

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 24, మే 2026 | 16 పేజీలు





## కాళేశ్వరంలో ఆధ్యాత్మిక వైభవం..

2లో

## సరస్వతి నదికి నవరత్న మాలా హారతులు...!

కాశీ పండితుల మంత్రోచ్చారణల మధ్య కనులపండువగా అంత్య పుష్కర వేడుకలు...

గంగా హారతి తరహాలో నదీమతల్లికి 9 రకాల ప్రత్యేక హారతుల సమర్పణ...

వేడుకను వీక్షించి తరించిన శృంగేరి జగద్గురువులు, వేలాది మంది భక్తులు..

మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా సాగుతున్నాయి. పుష్కరాల్లో భాగంగా మూడో రోజైన శనివారం రాత్రి నదీ తీరంలో ఆధ్యాత్మిక అద్భుతం ఆవిష్కృతమైంది. కాశీ (వారణాసి) నుంచి విచ్చేసిన ప్రముఖ పండితులు సరస్వతి నదీమతల్లికి ప్రసిద్ధ నవరత్న మాలా హారతులు వైభవంగా సమర్పించారు.

భక్తులకు అవస్థలు

## అధికారులకు విలాసాలు..!?

కింది స్థాయి ఉద్యోగులకు విశ్రాంతి మందిరంగా సీఎం గెస్ట్ హౌస్..! విధులను విస్మరించి విశ్రాంతికి పరిమితమైన రెవెన్యూ శాఖల ఉద్యోగులు..

అధికారుల తీరుపై భక్తులు తీవ్ర ఆగ్రహం..





2లో

ఆదేశాలతో అధికారుల

## హడావుడి

లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు

ఆవిర్భావం రోజున కొత్త పెన్షన్లు మంజూరు

లబ్ధిదారుల నిరీక్షణకు పడనున్న తెర

జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ గృహాలు

చేయూత పెన్షన్లు ఎంతో ఆసరా ఇస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వృద్ధులు, దివ్యాం గులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెల వచ్చే పెన్షన్ వారికి ఎంతగానో తోడ్పడు తుంది. ప్రస్తుతము పెన్షన్లు పొందు తున్న వారికి ఉపశమనం కలిగినప్పటికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకొని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. గత నాలుగు సంవత్స రాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాలేదు. దరఖాస్తులకే పరిమి తమైంది. కొంతకాలంగా దరఖాస్తుదారులు సంబంధిత అధికారులను పెన్షన్ల మంజూరు విషయమై అడుగుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారు. ప్రభుత్వము నుండి ఆదేశాలు వస్తేనే పెన్షన్లు మంజూరు అవుతా యని అధికారులు సమాధానం చెబుతూ కాలం వెళ్ళబుచ్చారు.



## శుభాల వేల అశుభమాయె..!?

స్వామివారికి పాదరక్షులతో స్వాగతం పలికిన ఆర్ జెసి..!

దేవదాయ శాఖను అపవిత్రం చేస్తున్న జాయింట్ కమిషనర్...!

పుష్కర భక్తుల తీవ్ర ఆగ్రహం...

2లో

మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త దైవకార్యాలు, శుభకార్యాలు జరగాల్సిన వేళ దేవదాయ శాఖ ఉన్నతాధికారి ప్రవర్తన తీవ్ర వివాదాస్పదంగా మారింది. సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న రీజినల్ జాయింట్ కమిషనర్ పరమ పవిత్రంగా భావించే అద్వైతానంద స్వామివారిని అవమానించేలా వ్యవహరించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది. స్వామివారికి స్వాగతం పలికే క్రమంలో సదరు జాయింట్ కమిషనర్ కనీస మర్యాదలను, సంప్రదాయాలను విస్మరించారు.

# కాళేశ్వరంలో ఆధ్యాత్మిక వైభవం...

## సరస్వతి నదికి నవరత్న మాలా హారతులు...!

## కాశీ పండితుల మంత్రోచ్చారణల మధ్య కనులపండువగా అంత్య పుష్కర వేడుకలు...

## గంగా హారతి తరహాలో నదీమతల్లికి 9 రకాల ప్రత్యేక హారతుల సమర్పణ...

## వేడుకను వీక్షించి తరించిన శృంగేరి జగద్గురువులు, వేలాది మంది భక్తులు..



**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా సాగుతున్నాయి. పుష్కరాల్లో భాగంగా మూడో రోజైన శనివారం రాత్రి నది తీరంలో ఆధ్యాత్మిక అద్భుతం ఆవిష్కృతమైంది. కాశీ (వారణాసి) నుంచి విచ్చేసిన ప్రముఖ పండితులు సరస్వతి నదీమతల్లికి ప్రసిద్ధ నవరత్న మాలా హారతులు వైభవంగా సమర్పించారు. కాశీ తరహాలో నవరత్న హారతులువారణాసిలో ప్రతిరోజూ నిర్వహించే గంగా హారతి తరహాలోనే ఇక్కడ కూడా వేడుకను కంటికి ఇంపుగా నిర్వహించారు. కాశీకి చెందిన ఏడుగురు ప్రముఖ వేద పండితులు దాదాపు గంటన్నర పాటు శంఖారావాలు, వేద మంత్రోచ్చారణల మధ్య 9 రకాల ప్రత్యేక హారతులను నదికి ఇచ్చారు. సాంప్రదాయ వస్త్రధారణతో పండితులు లయబద్ధంగా హారతులు ఇస్తుంటే, సరస్వతి నది తీరమంతా కాంతిమయంగా మారిపోయింది. శృంగేరి స్వామీజీ దర్శనం ఈ అద్భుత ఆధ్యాత్మిక ఘట్టాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు కాళేశ్వరం తీరానికి తరలివచ్చారు. అవని శృంగేరి జగద్గురువులు శ్రీ అద్వైతానంద భారతి స్వామి ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని, హారతిని వీక్షించి భక్తులను ఆశీర్వదించారు. పుష్కర స్నానాలు చేసి, నవరత్న హారతులను కళ్లారా చూసిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. నది తీరమంతా ఓం సరస్వత్యై నమః హర హర మహాదేవ శబ్దాలతో మారుమోగింది.



## కాళేశ్వరంలో మిన్నంటిన

# ఆధ్యాత్మిక ఉత్సాహం...

*కన్నులపండువగా సరస్వతి అంత్య పుష్కరాల సాంస్కృతిక సంబరాలు*

*తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల భక్తి నృత్య గానాలు*

*భక్తులను మంత్రముగ్ధులను చేసిన నదీ సంస్కృతి ప్రదర్శనలు*

*కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో పక్కా ఏర్పాట్లు చేసిన అధికారులు*

**మహాదేవపూర్, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. పుష్కరాల సందర్భంగా క్షేత్రంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, సాంస్కృతిక వైభవం నిండుగా శోభిల్లుతోంది. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శిస్తున్న విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు ఇక్కడికి వచ్చే భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తిసాగరంలో ముంచెత్తిన గీతాలాపనపుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు, జానపద గీతాలు భక్తులలో ఆధ్యాత్మికానందాన్ని నింపాయి. ముఖ్యంగా సరస్వతి అమ్మవారి మహిమలను కొనియాడుతూ, నదీ సంస్కృతిని, పుష్కరాల విశిష్టతను ప్రతిబింబించేలా సాగిన పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర సరస్వతి పుష్కరాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలంగాణ ప్రాంత విశిష్ట సంస్కృతి, సాంప్రదాయాలు దేశవ్యాప్తంగా తరలివచ్చిన భక్తులకు చేరువవుతున్నాయి. అదే సమయంలో రాష్ట్రస్థాయి కళాకారులకు తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ వేదికలు ఒక అద్భుత అవకాశంగా మారాయి. ఘాట్ల వద్ద వేలాదిగా తరలివస్తున్న భక్తులు ఈ ప్రదర్శనలను తిలకిస్తూ, కళాకారుల ప్రతిభను పెద్ద ఎత్తున చప్పట్లతో అభినందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు పుష్కరాలలో సాంస్కృతిక కార్యక్రమాలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిరా రఘు నేతృత్వంలో అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సాంస్కృతిక ఆనందం లభించేలా పక్కా ఏర్పాట్లు చేశారు. పుష్కర ముగింపు రోజు వరకు ఈ సాంస్కృతిక సంబరాలు మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో కొనసాగుతాయని అధికారులు తెలిపారు.











# ఆదేశాలతో అధికారుల హడావుడి

## లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు

## ఆవిర్భావం రోజున కొత్త పెన్షన్లు మంజూరు

## లబ్ధిదారుల నిరీక్షణకు పడనున్న తెర

## జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ గృహాలు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** చేయూత పెన్షన్లు ఎంతో ఆసరా ఇస్తున్నాయి. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు పెన్షన్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెల వచ్చే పెన్షన్ వారికి ఎంతగానో తోడ్పడుతుంది. ప్రస్తుతము పెన్షన్లు పొందుతున్న వారికి ఉపశమనం కలిగినప్పటికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని దరఖాస్తులు చేసుకొని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాలేదు. దరఖాస్తులకే పరిమితమైంది. కొంతకాలంగా దరఖాస్తుదారులు సంబంధిత అధికారులను పెన్షన్ల మంజూరు విషయమై అడుగుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వము నుండి ఆదేశాలు వస్తేనే పెన్షన్లు మంజూరు అవుతాయని అధికారులు సమాధానం చెబుతూ కాలం వెళ్లబుచ్చారు. ఎట్టకేలకు నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు లక్షల మందికి పెన్షన్లు ఇస్తామని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రంలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. దీంతో ఉమ్మడి జిల్లాలోని దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. కొత్త పెన్షన్లకు దరఖాస్తులు వేల సంఖ్యలో వచ్చాయి. అందరికీ ఒకేసారి పెన్షన్లు ఇవ్వడం సాధ్యపడదు. కొందరికి మాత్రమే పెన్షన్లు అందుతాయి. ఈ క్రమంలో దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం ఆదేశించడంతో అధికారుల్లో హడావుడి ప్రారంభమైంది. రెండవ దశ ఇందిరమ్మ గృహాలతో పాటు రెండు లక్షల పెన్షన్లు అందజేయనున్నారు. వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో కొత్త పెన్షన్లు పొందే వారి జాబితాల తయారీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దరఖాస్తులు చూస్తే ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు వస్తాయా అనేది సందేహమే. 2022 ఆగస్టులో గత ప్రభుత్వము కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. ఆ తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. దరఖాస్తులు మాత్రం స్వీకరిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కొత్త పెన్షన్లకు 50 వేల వరకు దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. జిల్లాలో వృద్ధాప్య, దివ్యాంగుల, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ సంబంధించిన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొని కొత్త పెన్షన్లకు ఎదురుచూస్తున్నారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తే సంఖ్య మరింత పెరగనుంది. ఏ పద్ధతిలో పెన్షన్లు మంజూరు చేయాలి అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. ముందుగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఆ తర్వాత మిగిలిన వారికి పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఉంది. దరఖాస్తుదారులందరికీ పెన్షన్లు వస్తాయా అనేది ప్రశ్నార్థకమే. ఇది ఇలా ఉండగా రెండో విడత ఇందిరమ్మ గృహాల పంపిణీకి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. మొదట విడతలో పంపిణీ కార్యక్రమం పూర్తి కాగా ఇంకా గృహాల నిర్మాణం కొనసాగుతూనే ఉంది. ఇక రెండో విడత ఇందిరమ్మ గృహాలకు శ్రీకారం చుడుతున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దరఖాస్తులను కూడా స్వీకరించింది. గ్రామాల్లో విచారణ చేసి దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేశారు. అర్హులను గుర్తించారు. దశలవారీగా గృహాలను మంజూరు చేస్తున్నారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి ప్రభుత్వము 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. గృహాల మంజూరు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం పేర్కొంది. గ్రామాల్లో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఉన్నత లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఆశిస్తున్నారు. జిల్లాలో ఎంతోమంది దరఖాస్తు దారులు గృహాల మంజూరుకు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం కూడా దశలవారీగా గృహాలను మంజూరు చేస్తూ యుద్ధప్రాతిపదికపై నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభోత్సవాలను చేస్తుంది. దీంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు...

## భక్తుల సౌకర్యమే లక్ష్యంగా యంత్రాంగం ఏర్పాట్లు...

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి

సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా మూడవ రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం, ప్రత్యేక హోమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సరస్వతి ఘాట్ వద్ద సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హారతి అనంతరం సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పండితుల ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. వివిధ ప్రాంతాల నుండి స్వామీజీలు విచ్చేసి ప్రవచనాలు అందించడంతో భక్తుల రాక మరింతగా పెరుగుతోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్ల ద్వారా నీటి జల్లులు పదేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు సేదతీరుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

# సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త

రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకుకశాయాలతో పంటలపై పిచికారి చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వరంగల్ ఏఆర్ఎస్ శాస్త్రవేత్త విశ్వతేజ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం రైతు మింగిట్లో శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించాలన్నారు. వ్యవసాయం సాగు చేసే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. రాభోయే వానాకాలంలో సన్నరకం వడ్లు విత్తితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు లైసెన్స్ పొందిన షాపుల వద్ద కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసే ముందు తప్పకుండా బిల్లులు పొందాలన్నారు.



సేంద్రీయ వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. అనంతరం రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రైతులకు జీలుగ విత్తనాలు వ్యవసాయ కార్యాలయంలో ఉన్నాయన్నారు. రూ.2460, ఆధార్‌కార్డు, పట్టాదార్ పాసుపుస్తకంతో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు, మండల



వ్యవసాయాధికారి గాజుల శ్యామ్, ఏఈవో విజయ్‌నాయక్, రైతులు నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, నల్లా రంగారెడ్డి, జంగ బాల్‌రెడ్డి, నరహరి వీరారెడ్డి, తప్పెట లక్ష్మీనారాయణ, బండారి సాంబయ్య, కాసు మల్లయ్య, మామిడాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చాలి

నల్లబెల్లి, మే 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరచాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సంక్షేమ పథకాల దరఖాస్తులను మండల కేంద్రం నల్లబెల్లిలో సిపిఐ నాయకత్వ బృందం ఇంటింటికి తిరుగుతూ ఉచితంగా దరఖాస్తులు అందజేశారు. 26 మే 2026 రోజు ఈ దరఖాస్తు ఫారం లు నింపుకొని ఎంపీడీవో ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపుటకు గాను ప్రతి ఒక్కరూ ఈ దరఖాస్తు పట్టుకొని రావాలని కోరుతూ గౌడ



కాలనీలో పలువురు మహిళలకు దరఖాస్తులు అందజేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ప్రధానంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఒక్క మహిళకు నెలకు 2500 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, నెలకు 4 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు లేని వారికి స్థలాలు స్థలాలతో పాటు ఇందిరమ్మ నిర్మించి ఇస్తామనీ, రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం కింద ఆర్థిక సహాయం కావాలని అనుకునే వారికి ఈ దరఖాస్తులో ఆప్షన్ పెడుతూ దరఖాస్తులను ఉచితంగా ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల నాయకులు పరికి కోర్నేల్, మామిళ్ల పెద్ద ఐలయ్య, వైనాల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారసింహుడికి సీఎం రేవంత్ రెడ్డి పూజలు

## సుమారు 25 నిమిషాలు

## కొండపైన గడిపిన సీఎం,మంత్రులు

యాదగిరిగుట్ట మే 23, (ప్రభాత వార్త)

: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకై





విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు తలపాగా కట్టి పూర్ణకుంభ స్వాగతం తో ఆలయంలోనికి స్వాగతించారు. కొండపైకి చేరుకున్న ఆయన ప్రోటోకాల్ కార్యాలయం ప్రక్కన గల లిఫ్ట్ సహాయంతో ఆలయంలోనికి చేరుకున్నారు. ముందుగా ఆయన ధ్వజ స్తంభం వద్దగల బలిపీఠానికి ఆయన నమస్కరించుకొని లోనికి వెళ్లారు. అనంతరం ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు గర్భాలయంలోని లక్ష్మీనరసింహస్వామికి వేరువేరుగా స్వర్ణ పుష్పార్చనతో అర్చన నిర్వహించారు. అనంతరం ఆయనకు ఇతర మంత్రులకు ఆలయ అర్చకులు



వేద పండితులు కలిసి చతుర్వేద ఆశీర్వచన మంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం గావించారు ఆయన రాక కోసం ఆలయాన్ని వివిధ రకాల పుష్ప మాలికాలతో శోభాయమానంగా అలంకారం చేశారు ఆలయం మొత్తం రెడ్ కార్పెట్ ను పరిచారు. ఆలయంలో కొద్ది మంది మాత్రమే అర్చకులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆశీర్వచనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి



అమ్మవారి విగ్రహాన్ని ఈవో భవాని శంకర్ బహూకరించారు. అనంతరం ఆలయం వెలుపలికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆలయానికి చుట్టూ ఉన్న శిల్పకళను చూసి ఆలయ విశిష్టతలను శిల్పాలను చూసి ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి కమిషనర్ హనుమంతరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆలయ ప్రధాన అర్చకులు తాండూర్ వెంకటాచార్యులు సురేంద్రాచార్యులు, దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థానం అధికారులు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు

# వడదెబ్బతో వ్యక్తి మృతి

ప్రభాతవార్త పర్వతగిరి:

వరంగల్ జిల్లా పర్వదిగిరి మండలం కల్లెడ గ్రామంలో భానుడి భగభగలకు శనివారం మరింత అధికమైన ఎండలకు 47 డిగ్రీల ఉష్ణోగ్రతను



తట్టుకోలేక దొడ్డ సత్యనారాయణ(60) వ్యక్తి మృతిచెందనం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, ప్రాథమిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండతీవ్రత ఉండటంతో కూలీలకు పని ప్రదేశాల వద్ద మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఎండ తీవ్రతరం ఉండటం వల్ల కూలీలు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెల్లి శ్రీదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ జన్ను అఖిల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరామర్శ



చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త

చెన్నారావుపేట శివారులో అగ్నిప్రమాదానికి గురై వరి పంట పూర్తిగా నష్టపోయిన రైతు జినికిరి భాగ్యమ్మ కుటుంబాన్ని చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య, వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఏఈఓ తిరుపతి పరామర్శించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకొని, పంట నష్టాన్ని పరిశీలించారు. రైతు కుటుంబానికి ధైర్యం చెబుతూ, సంబంధిత శాఖల ద్వారా అందుబాటులో ఉన్న సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. రైతులు ఇలాంటి సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పంట నష్టంపై అధికారులు నివేదిక సిద్ధం చేసి, రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## పాముకాటుతో తునికాకు కూలి మృతి

కొత్తగూడ, మే 23, ప్రభాతవార్త



తునికి ఆకు సేకరణకు వెళ్లిన మహిళా కూలి మద్దెల పల్లవి (30) రక్త పింజర పాముకాటుకు గురై మృతి చెంది ననంఘటన కర్లగండి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు మద్దెల పల్లవి, ఆమె భర్త సారయ్య ఇద్దరూ కలిసి గురువారం తునికి ఆకు సేకరించేందుకు అడవికి వెళ్లారు. ఆకు తెంపుతున్న క్రమంలో పల్లవిని రక్తపింజ రపాము కరిచిందని గమనించిన భర్త, తోటి కూలీలు వెంటనే ఆమెను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే పల్లవి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున పల్లవి మృతి చెందిందని తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబంలో పాముకాటుతో గృహిణి మృతి చెందడంతో కర్లగండి గ్రామంలో విషాదం అలుముకుంది. ప్రభుత్వం పది లక్షలు ప్రమాద బీమా కల్పించాలని గ్రామస్తులు, ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాముకాటుతో తునికాకు కూలి మృతి కొత్తగూడ, మే 23, ప్రభాతవార్త తునికి ఆకు సేకరణకు వెళ్లిన మహిళా కూలి మద్దెల పల్లవి (30) రక్త పింజర పాముకాటుకు గురై మృతి చెంది ననంఘటన మండలంలోని కర్లగండి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మద్దెల పల్లవి, ఆమె భర్త సారయ్య ఇద్దరూ కలిసి గురువారం తునికి ఆకు సేకరించేందుకు అడవికి వెళ్లారు.

# భక్తులకు అవస్థలు అధికారులకు విలాసాలు..!?

**కింది స్థాయి ఉద్యోగులకు విశ్రాంతి మందిరంగా సీఎం గెస్ట్ హౌస్..!**
**విధులను విస్మరించి విశ్రాంతికి పరిమితమైన రెవెన్యూ శాఖల ఉద్యోగులు..**
**అధికారుల తీరుపై భక్తులు తీవ్ర ఆగ్రహం..**




**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా దేవపూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకుని భారీగా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా సరస్వతి అంత్య పుష్కరాల విధి నిర్వహణలో భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు కిందిస్థాయి ఉద్యోగులు వారి బాధ్యతలను గాలికి వదిలేసిన వివరాలిలా ఉన్నాయి. పోలీసు భద్రతతో అత్యంత సర్వ సన్నద్ధంగా ఉండాల్సిన ముఖ్యమంత్రి గెస్ట్ హౌస్, అధికారిక విశ్రాంతి భవనము మండల స్థాయి అధికారులకు వారి కిందిస్థాయి ఉద్యోగులకు విశ్రాంతి మందిరంగా మారడం పలు విమర్శలకు తావిస్తోంది. విధి నిర్వహణలో భాగం కావలసిన అధికారులు ముఖ్యమంత్రి గెస్ట్ హౌస్ లో బాధ్యతలు మరిచి రెస్ట్ తీసుకోవడం వివాదాస్పదంగా మారింది. అంత్యపుష్కరాలలో ఎండలు నిప్పుల కొలిమిలా మండుతున్న, సరస్వతి ఘాట్ వద్ద భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతుంది. ఎండల దృష్ట్యా అవస్థలు పడుతున్న భక్తులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పనులు పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారులు కిందిస్థాయి ఉద్యోగులు విధులను మరచి ఏసి గదుల్లో సేద తీరడం తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారులు ఉద్యోగులు సీఎం గెస్ట్ హౌస్ ని ప్రైవేటు రిసార్ట్ ల వాడుకోవడం స్థానికంగా చర్చనీయమైంది. విధులకు డుమ్మా కొట్టి గంటల తరబడి విశ్రాంతి భవనంలో సేదదీరుతు పర్యవేక్షణను నిర్లక్ష్యం చేస్తూ గాలికి వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అత్యంత భద్రతతో కూడిన ముఖ్యమంత్రి గెస్ట్ హౌస్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనలో తప్ప ఇతరులకు అనుమతి ఉండదు. అంత్య పుష్కరాల విధులను సాకుగా చూపించి మండల స్థాయి సిబ్బంది భవనాన్ని ఆవాసంగా మార్చుకుని విశ్రాంతి తీసుకోవడం కోసం మెరుపు ఉన్నత అధికారుల దిశా నిర్దేశం లేక ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా వీఐపి, వివిఐపీల భవనాలు కింది స్థాయి ఉద్యోగులకు మండుటెండల్లో మంచు దుప్పటిగా మారాయనే చెప్పవచ్చు.

# కాళేశ్వరం పుష్కరాలలో లక్ బై ఛాయిస్ జూదం...!

**పోలీసులు నలుగురిని పట్టుకొని, నగదు స్వాధీనం**
**సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో పుష్కర ఘాట్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు...**
**ఎస్ఐ తమాషా రెడ్డి నేతృత్వంలో లష్కరీ ఆటగాళ్ళ అరెస్ట్, కేసు నమోదు...**

**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** సరస్వతి అంత్య పుష్కరాలు-2026 సందర్భంగా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పుష్కర ఘాట్ ప్రాంతం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు మరియు పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తూర్పు ప్రాంతంలో పుష్కర ఘాట్ వద్ద సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఎస్ఐ గన్ రెడ్డి తమాషా రెడ్డి సిబ్బందితో పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, కొంతమంది వ్యక్తులు లక్ బై ఛాయిస్ అనే పేరిట జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం అందినట్లు పేర్కొన్నారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించినప్పుడు, ఆ వ్యక్తులు డబ్బులు పెట్టి స్టికర్లను ఉపయోగించి లక్ బై ఛాయిస్ జూదం ఆడుతూ ఉన్నారని తెలిపారు. పోలీసులు అక్కడికి చేరగానే తప్పించుకుపోవడానికి ప్రయత్నించగా, వారు పారిపోవటానికి ముందే సిబ్బంది విచక్షణగా స్పందించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో కురకుల వెంకటేష్, మల్లబోయిన శివ, అంబి పోశాలు, కురకుల సదానందంలుగా గుర్తించారు. ప్రమాద నివారణ చర్యలుగా స్థానిక పోలీసులు వారిదగ్గర నుంచి 03 ఆరెంజ్ రంగు ప్లేయింగ్ స్టికర్లు మరియు రూ.2,730/ నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆపై మధ్యవర్తుల సమక్షంలో పంచనామా చేయించి, స్వాధీన సరంజామా సాక్ష్యంగా తీసుకోబడింది.పోలీసులు ఆ నియమావళులకు వ్యతిరేకంగా చర్యలు కొనసాగిస్తున్నట్టు, పుష్కర కాలంగా భద్రతా ఏర్పాట్లను మరింత దృఢపరచాలని విశేషంగా ప్రకటించారు. పోలీసుల ప్రకటన మేరకు దర్యాప్తు కొనసాగుతున్నదని, ఇతర సంబంధిత వ్యక్తుల గుర్తింపు, ఆరోపణలు విచారణ ద్వారా అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. పుష్కర ఘాట్ పరిధిలో అవినీతులు, జూద కార్యకలాపాలపై పర్యవేక్షణను పెంచడం ద్వారా పర్స్కరాభివృద్ధి కార్యకలాపాలకు అంతరాయం కలిగించనీయకుండా చూడాల్సిన అవసరమున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాళేశ్వరం ఎస్సై జి. తమాషా రెడ్డి ఈ విషయంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

# శుభాల వేల అశుభమాయె..!?

**స్వామివారికి పాదరక్షులతో స్వాగతం పలికిన ఆర్ జెసి..!**
**దేవదాయ శాఖను అపవిత్రం చేస్తున్న జాయింట్ కమిషనర్...!**
**పుష్కర భక్తుల తీవ్ర ఆగ్రహం...**



**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** దైవకార్యాలు, శుభకార్యాలు జరగాల్సిన వేళ దేవదాయ శాఖ ఉన్నతాధికారి ప్రవర్తన తీవ్ర వివాదాస్పదంగా మారింది. సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న రీజినల్ జాయింట్ కమిషనర్ పరమ పవిత్రంగా భావించే అద్వైతానంద స్వామివారిని అవమానించేలా వ్యవహరించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచింది. స్వామివారికి స్వాగతం పలికే క్రమంలో సదరు జాయింట్ కమిషనర్ కనీస మర్యాదలను, సంప్రదాయాలను విస్మరించారు. కాలినడకన వస్తున్న స్వామివారికి పాదరక్షలు ధరించి స్వాగతం పలికి తన అహంకారాన్ని చాటుకున్నారు. హిందూ సంప్రదాయాల ప్రకారం పీఠాధిపతులు, సాధువులను దర్శించుకునేటప్పుడు పాదరక్షలు విడవడం కనీస ధర్మం. అలాంటిది దేవాలయాల పరిరక్షణ, సంప్రదాయాల రక్షణ బాధ్యతలను భుజాన వేసుకోవాల్సిన దేవదాయ శాఖ ఉన్నతాధికారే ఈ విధంగా ప్రవర్తించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై స్థానిక భక్తులు, పీఠాల ప్రతినిధులు తీవ్రంగా మండి పడుతున్నారు. సదరు జాయింట్ కమిషనర్ నిరంతరం ఇలాగే వ్యవహరిస్తూ దేవదాయ శాఖను అపవిత్రం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఇలాంటి అశుభ పరిణామాలు చోటుచేసుకోవడం దురదృష్ట కరమని వాపోతున్నారు. హిందూ ధర్మాన్ని, స్వామివారిని అవమానించిన సదరు అధికారిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 23** రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా నార్కెట్పల్లి గ్రామ సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మండల నాయకులు,స్థానిక నాయకులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# కాటారం వార్త

## మిషన్ భగీరథ ఆధ్వర్యంలో అంత్య పుష్కరాల భక్తులకు విశేష సేవలు

**భక్తులకు తాగునీరు, పారిశుధ్య సదుపాయాల కల్పన...**



**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ విభాగం విస్తృత స్థాయిలో తాగునీరు మరియు పారిశుధ్య సదుపాయాలను ఏర్పాటు చేసింది. పుష్కర ఘాట్ల వద్దకు భారీగా తరలివస్తున్న భక్తులకు స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చర్యలు చేపట్టారు. మొత్తం 540 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయబడగా, భక్తులకు తాగునీరు అందించేందుకు 38 నీటి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే తాత్కాలిక మరియు శాశ్వత మరుగుదొడ్ల పరిశుభ్రత కోసం 115 మంది స్కావెంజర్లు నిరంతరం సేవలందిస్తున్నారు. టెంట్ సిటీతో పాటు ఇతర ప్రాంతాల్లో మరుగుదొడ్ల వ్యర్థాలను తొలగించేందుకు 8 గల్పర్ యంత్రాలు వినియోగంలోకి తీసుకొచ్చారు. భక్తులకు ఎప్పటికప్పుడు తాగునీరు అందుబాటులో ఉండేలా 5 నీటి ట్యాంకర్ల ద్వారా సేవలు అందిస్తున్నారు. సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను కాపాడేందుకు నీటి క్లోరినేషన్ ప్రక్రియను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి విభాగంలోని సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు. చీఫ్ ఇంజినీర్ శ్రీ కె. సురేష్ పర్యవేక్షణలో, సూపరింటెండింగ్ ఇంజినీర్ చలమల రెడ్డి, ఈఈలు (ఇంట్రా) స్వేత, (గ్రిడ్) మాణిక్యరావు, డీఈఈలు పి. రమేష్, కిరణ్, సంధ్యారాణి, 15 మంది ఏఈలు/ఏఈఈలు, 6 మంది ల్యాబ్ సిబ్బంది, 30 మంది హెల్పర్లు, అలాగే ఏజెన్సీ ద్వారా 120 మంది నీటి సరఫరా నిర్వహణ సిబ్బంది సేవలందిస్తున్నారు. పుష్కర రోజులలో భక్తులకు స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన పారిశుధ్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా మిషన్ భగీరథ విభాగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, సేవలను నిరంతరం కొనసాగిస్తోంది.

## నేలకొరిగిన టెంట్లు.. భయాందోళనలో పుష్కర భక్తులు..!

**మహాదేవపూర్, మే 22, ప్రభాతవార్త**



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ప్రధాన ఘాట్ వద్ద భక్తుల రక్షణ, సౌకర్యాల కోసం ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలి ప్రమాదకరంగా మారాయి. ఎంతో ప్రతిష్టాత్మ కంగా జరుగుతున్న ఈ అంత్య పుష్కరాలకు భక్తులు స్నానాలు ఆచరించే , ఘాట్ వద్ద అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా...? ఘాట్ సమీపంలో టెంట్లు కూలిపోయి, వాటికి సంబంధించిన ఇనుప పైపులు, కర్రలు అడ్డదిడ్డంగా పడి ఉన్నాయి. టెంట్ల పైకప్పులు కిందకు వేలాడు తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భక్తులు తీవ్ర భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు నడిచే ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ, అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు నిద్ర లేస్తారా..? అని ఘాట్ వద్దకు వచ్చిన భక్తులు ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు.

# మద్యం మత్తులో మృగాళ్ళు

**శాంతి భద్రతలకు విఘాతం.**
**గోవిందరావుపేటలో యువకుల హల్‌చల్.**
**బీరు సీసాలు పగలగొట్టి రచ్చ..**
**పోలీసులపైనే దాడికి యత్నం.**
**.ఎస్సై తాజుద్దీన్ సీరియస్**
**ఏడుగురు యువకుల పై కేసు నమోదు**

గోవిందరావుపేట ప్రభాతవా

మ్తండల కేంద్రంలో శుక్రవారం 11 గంటల సమయంలో మద్యం మత్తులో యువకులు రెచ్చిపోయారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి రెండు వర్గాలుగా విడిపోయిన యువకులు ఒక్కసారిగా ఘర్షణకు దిగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అసలేం జరిగింది? రాత్రి 11:00 సమయంలో మండల కేంద్రంలోని నార్లపూర్ గ్రామస్తులు ఫంక్షన్ కి వచ్చారు. మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ దగ్గరికి వెళ్లి మద్యం ఫుల్లుగా తాగారు. ఆ క్రమంలో దుంపెల్లి గూడెం గ్రామస్తులు కారులో వస్తుండగా, మద్యం తాగిన వ్యక్తులు మా ఆటోకు తగిలిందని, ఘర్షణకు దారి తీశారు. అక్కడి నుంచి అయిపోయిన తర్వాత కారులో వచ్చిన దుంపలగూడెం వారు మెడిసిన్ తీసుకుంటున్న సమయంలో, ఆ మద్యం తాగి ఉన్నవారు మళ్లీ అక్కడికి వచ్చి మా ఆటోకు మీరు గుద్దేవారని యువకులు అసభ్య పదజాలంతో దూషించుకుంటున్నారు. మాటామాటా



పెరగడంతో రెండు గ్రూపులుగా విడిపోయి మద్యం తాగిన వారు బీరు సీసాలు పగలగొట్టి ఒకరిపై ఒకరు దాడికి దిగారు. పెద్ద శబ్దాలు, కేకలతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది.పోలీసుల జోక్యం వెంటనే ఎస్ఐ తాజుద్దీన్ రాత్రి 11 రాత్రి సమయంలో తన సిబ్బంది జహంగీర్, పి.సి అశోక్, మరో పి.సి.తో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ మొదటి వర్గం: 1. లెంకలపల్లి కుమారస్వామి, 2. గంటా మల్లేష్, 3. గంటా అంజన్ కుమార్, 4. నాలా అశోక్ మరియు రెండవ వర్గం: 1. బద్దం పద్మ రెడ్డి, 2. బద్దం పవన్, 3. బద్దం సాయి తీవ్రంగా ఘర్షణ పడుతున్నారు.పస్రా ఎస్ఐ మరియు సిబ్బంది రెండు వర్గాలను శాంతింపజేసి విడదీసేందుకు ప్రయత్నించారు. అయితే వారు పోలీస్ శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులని తెలిసినప్పటికీ, రెండు వర్గాల సభ్యులు ఎస్ఐ తాజుద్దీన్‌ను తోసివేసి దురుసుగా ప్రవర్తించారు. పోలీసు సిబ్బందిని వారి అధికారిక విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారు.మద్యం మత్తులో బహిరంగ ప్రదేశాల్లో సేవిస్తే కేసు, రౌడీషీట్ ఓపెన్: ఎస్ఐ తాజుద్దీన్మద్యం మత్తులో బహిరంగ ప్రదేశాల్లో సేవిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కేసు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని పస్రా ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రోడ్లపై దురుసుగా ప్రవర్తించడం, గొడవలకు దిగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇటీవల గోవిందరావుపేట సెంటర్‌లో రెండు వర్గాలు మద్యం మత్తులో ఘర్షణ పడి పోలీసు విధులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో ఎస్ఐ ఈ హెచ్చరికలు జారీ చేశారు.పబ్లిక్‌లో మద్యం తాగుతూ ఇతరులను ఇబ్బంది పెడితే వెంటనే అదుపులోకి తీసుకుంటాం. వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాత నేర చరిత్ర ఉంటే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం. కొత్తవారిపైనా నిఘా ఉంచుతాం" అని ఎస్ఐ స్పష్టం చేశారు. రాత్రి గస్తీ ముమ్మరం చేశామని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

## మరోసారి వాయిదాపడిన సిద్దులగుట్ట వేలంపాటలు



బచ్చన్నపేట, మే 23 ప్రభాతవార్త :

ప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒకటైన సిద్దులగుట్టలో నిర్వహించాల్సి న వివిధరకాల బహిరంగ వేలంపాటలు మరోసారి వాయిదాపడ్డాయి. శనివారం (23న)నిర్వహించేందుకు అధికారులు అన్నిఏర్పాట్లు పూర్తిచేసినప్పటికీ, వేలంలో పాల్గొనేందుకు దరఖాస్తుదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలంప్రక్రియ నిలిచిపోయినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి (ఈఓ) చిందం వంశీ తెలిపారు.దేవస్థాన ఆదాయవనరులకు సంబంధించిన పలుకాంట్రాక్టులు, సేవలకోసం ఈవేలం నిర్వహించాల్సి ఉండగా, ఆశించినస్థాయిలో స్పందనలేకపోవడంతో అధికారులు నిరాశ వ్యక్తంచేశారు. గతంలోకూడా కొన్నిపరిపాలనా కారణాలతో వేలంవాయిదా పడగా, ఈసారికూడా దరఖాస్తుదారులు లేకపోవడంతో తిరిగి వాయిదా వేయాల్సి న పరిస్థితి ఏర్పడింది.వేలంనిర్వహణకు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ జారీచేయడంతో పాటు ప్రచారంకూడా చేపట్టినప్పటికీ, ఎవరూ హాజరుకాకపోవడం గమనార్హం. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని, ఆసక్తిగల వారు పాల్గొనేలా మరింత విస్తృత ప్రచారం చేపడతామని ఈఓ వంశీ వెల్లడించారు.సిద్దులగుట్ట దేవస్థానానికి ప్రతి సంవత్సరం భక్తుల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో దేవస్థాన ఆదాయ వనరుల నిర్వహణకు ఈ వేలంప్రక్రియ కీలకమని అధికారులు పేర్కొంటున్నారు. త్వరలో కొత్త తేదీ ప్రకటించి మళ్లీ వేలంనిర్వహించనున్నట్లు దేవస్థాన వర్గాలు తెలిపాయి.

## రెండుగంటల్లో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ
## - బాధితుడికి అప్పగించిన పోలీసులు

బచ్చన్నపేట, మే 23 ప్రభాతవార్త :




బైక్‌పైవెళ్తూ అనుకోకుండా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న ఓవ్యక్తికి బచ్చన్నపేట పోలీసులు కేవలం రెండుగంటల్లోనే ఫోన్‌ను రికవరీచేసి అప్పగించి ప్రశంసలు అందుకున్నారు. బాధితుడి ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన పోలీసులు సాంకేతికపరిజ్ఞానం సహాయంతో ఫోన్‌ను ట్రేస్‌చేసి స్వాధీనం చేసుకున్నారు.బాధితుడు తనసెల్‌ఫోన్ పోయిందని పోలీసులను ఆశ్రయించగా, ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. సీఈఐఆర్ పోర్టల్ సాంకేతిక సమాచారాన్ని వినియోగించి ఫోన్‌ఉన్న ప్రాంతాన్ని గుర్తించి, కేవలం రెండుగంటల్లోనే ఫోన్‌ను రికవరీచేసి బాధితుడికి అప్పగించారు.తన పోయిన ఫోన్‌ను ఇంతత్వరగా తిరిగి పొందడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై బచ్చన్నపేట పోలీసులు వేగంగా స్పందిస్తున్నారని స్థానికులు అభినందించారు.ఈసందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలు తమ మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఫోన్‌పోయినట్లయితే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడంతో పాటు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదుచేస్తే త్వరగా రికవరీచేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## వడదెబ్బకు రైతు మృతి.

మంగపేట మే23, ప్రభాతవార్త.



మండలంలోని రామచంద్రుని పేటకు చెందిన ఊటుకూరి సోమిరెడ్డి(78) అనే రైతు శుక్రవారం వడదెబ్బకు మృతి చెందారు. మండలం లోని పూరెడుపల్లి ఊర చెరువులో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం ఉదయం కొంత మంది గ్రామస్తులు చెరువుకు వెళ్లగా చెరువులో పడుకుని ఉన్నట్లుగా ఉన్న వ్యక్తిని గమనించి అక్కడికి వెళ్లి చూడగా అతను మృతి చెందినట్లుగా గమనిచడంతో అతను రామచంద్రునిపేటకు చెందిన సోమిరెడ్డిగా గుర్తించినట్లు తెలిపారు. సోమిరెడ్డికి పూరెడుపల్లి ఊర చెరువు శివారులోని పంట పొలానికి వచ్చి వడదెబ్బకు గురై సొమ్మసిల్లి అక్కడ నుండి వెళ్లలేక చెరువులో పడుకుని అక్కడే మృతి చెంది ఉంటాడని గ్రామస్తులు అనుమానం తెలుపుతున్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలోనే సోమిరెడ్డి వడదెబ్బకు గురై మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య జయమ్మ, కొడుకు, కూతురు ఉన్నారని సోమిరెడ్డి మృతి వార్తను పోలీసులకు, కుటుంబ సభ్యులకు తెలిపినట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మంటల్లో పడి రైతు మృతి

### పంట వ్యర్థాలను తగలబెట్టి, ఆర్పుతుండగా ఆహుతి

రేగొండ మే 22 ప్రభాతవార్త :

వ్యవసాయ భూమిలో అంటుకున్న మంటలను ఆర్పేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి రైతు మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలో జరిగింది. పోలీసులు, స్థానికుల సమాచార మేరకు వివరాలిలా ఉన్నాయి. రేపాకపల్లి గ్రామానికి చెందిన చాగర్ల చంద్రమోళి (62) శనివారం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. పంట వ్యర్థాలను తగలబెట్టడం పక్క రైతు పంట పొలాల్లో కి మంటలు వ్యాపిస్తుండడంతో ఆర్పేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు ఆ మంటల్లో పడి మృతి చెందాడు. సంఘటన స్థలానికి రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ చేరుకొని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నాడు. మృతుడి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి కొడుకు భాస్కర్ ఉన్నాడు. కాగా పంట వ్యర్థాలను రైతులు ఎవరు తగలబెట్టకూడదని ఎస్సై దాసరి సుధాకర్ రెడ్డి తెలిపారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల మంటలు వ్యాప్తి చెంది అన్ని రకాలైన పచ్చని చెట్లు, పంట పొలాలు నాశనం అయిపోతున్నాయని తెలిపారు. మంటలు వ్యాప్తి చెందడం వల్ల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు.

## వరికొయ్యలు కాల్చవద్దు




బచ్చన్నపేట, మే 23 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని రైతులు వరిపంట అవశేషాలు (వరి కొయ్యలు) కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మండలఅధికారి విద్యాకర్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. బచ్చన్నపేట గ్రామపరిధిలో ఇటీవల కొందరురైతులు వరికొయ్యలు కాల్చడంవల్ల పలుపొలాల్లో ఉన్న హెచ్‌డీపీఈ పైపులు, కేబుల్‌వైర్లు, సర్వీస్‌వైర్లకు నష్టంజరిగినట్లు ఆయన తెలిపారు. వరికొయ్యలు కాల్చడంవల్ల కేవలం ఆస్తినష్టం మాత్రమే కాకుండా నేలసారానికి కూడా తీవ్రనష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పొలాల్లో ఉండే పోషకాలు, సేంద్రీయ కర్బనం కాలిపోవడంతో భూమి ఉత్పాదకత తగ్గిపోతుందని వివరించారు. అలాగే గాలికాలుష్యం పెరిగి ప్రజలఆరోగ్యంపై కూడాప్రతికూల ప్రభావంపడే అవకాశం ఉందన్నారు. అగ్నిప్రమాదాల వల్ల ప్రాణనష్టం, విద్యుత్ వ్యవస్థలకు నష్టంవంటి ప్రమాదాలు కూడా సంభవించే అవకాశంఉందని హెచ్చరించారు. రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు, కేసులు నమోదయ్యే అవకాశముందని స్పష్టంచేశారు. రైతులందరూ వరికొయ్యలను కాల్చకుండా వేసవిదుక్కులు నిర్వహించి, అవశేషాలను నేలలో కలపడం ద్వారా భూమిసారాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ సూచనలు పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మండలంలోని రైతులకు విజ్ఞప్తిచేశారు.





# భూముల మార్కెట్ విలువల సవరణ వేగవంతం చేయాలి

### మే 28లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 23:** రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)లతో ఆయన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అను గుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ మార్కెట్ ధరలను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా విలువలు ఖరారు చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ నిబంధ నలకు అనుగుణంగా ఈ సవరణలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

### ములుగు జిల్లాలో టీచర్, ఆయా నియామకాలకు ఏర్పాట్లు



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 23:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఐ సి డి ఎస్ పథకంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కమిషనరేట్ నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలో అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

#### అర్హతలు

అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ..
షెడ్యూల్డ్ ఏరియాలోని అభ్యర్థులు సంబంధిత గ్రామ పరిధిలో నివాసం ఉండాలి.
నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో గ్రామపంచాయతీ పరిధిలో నివాసులై ఉండాలి.
మున్సిపాలిటీ పరిధిలో అయితే సంబంధిత వార్డు నివాసి అయి ఉండాలి.
అంగన్‌వాడీ హెల్పర్ల పోస్టుల విషయంలో ఇంటర్మీడియట్ చదివిన అభ్యర్థులు లేని పక్షంలో పదో తరగతి ఉత్తీర్ణులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.
ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నోటిఫికేషన్ విడుదలైన అనంతరం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కులం, నివాసం, విద్యార్హతల ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వితంతువులు, దివ్యాంగ మహిళలకు వెయిటేజీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన మహిళలు నోటిఫికేషన్‌ను గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కోయగూడెం జెడ్పీ పాఠశాల పరిశీలన

### మౌలిక వసతులపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు.




**మల్లంపల్లి ప్రభాత వార్త, మే 23:** రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని కోయగూడెం జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు శనివారం పరిశీలించారు. కోయగూడెంలోని పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదులు, విద్యార్థుల అవసరాలపై ఆరా తీశారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఈ జెడ్పీ పాఠశాలకు తరలించే ప్రతిపాదన నేపథ్యంలో గురుకుల విద్యార్థులకు హాస్టల్ వసతి, అదనపు తరగతి గదులు, ఇతర సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీసీవో వెంకటేశ్వర్లు, డీఈ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలంలో పూర్తి స్థాయి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చెయ్యాలి

### ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** శనివారం భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వ హించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరి కొండా బలరాం మాట్లాడుతూ, మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా పూర్తి స్థాయి పరిపాలన అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కేవలం పేరుకే మండలంగా ప్రకటించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు పరిపాలనా వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. మండల కేంద్రంలో ఇప్పటికీ పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, పూర్తి స్థాయి ఎంఆర్వో, ఎంపీడీవో కార్యాలయాలు వంటి అత్యవసర ప్రజా సేవా వ్యవస్థలు లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. సరైన ప్రభుత్వ కార్యాలయాలు, సిబ్బంది, మౌలిక వసతులు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మల్లంపల్లి మండలంలో పూర్తి స్థాయి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు అవసరమైన అన్ని వసతులు ఒకే చోట కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మల్లంపల్లి మండల ఇన్చార్జి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, మల్లంపల్లి మండల సీనియర్ నాయకులు బొమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బొగతలో పర్యాటకులకు మెరుగైన వసతులు

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాలు



**వాజేడు ప్రభాత వార్త, మే 23:** బొగత జలపాతను సందర్శించే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం చీకుపల్లి గ్రామ పరిధిలోని బొగత జలపాతాన్ని పరిశీలించిన ఆయన పర్యాటక సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాల వివరాలు తెలియజేసే సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి బాట

### 25 మందికి నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 23:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 25 మంది యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అందజేశారు. శనివారం ములుగు టాస్క్ సెంటర్‌లో "ఉద్యోగ సాధన-ప్రతిభకు అవకాశాల అనుసంధానం" అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 8న వరంగల్లో జరిగిన మెగా జాబ్‌మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ ఆర్డర్ కాపీలు అందించి అభినందించారు. యువత ప్రతిభను గుర్తించి మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, త్వరలో జిల్లాలో మరో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి బి.రామ్‌మోహన్, టాస్క్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నకిరేకల్, ప్రభాతవార్త ,మే 23,**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ద్రైద రవీందర్ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. హ్యాపీ బర్త్ డే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంగ్ లీవ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోట పుల్లయ్య, చింతల శ్రీనివాస్ యాదవ్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలలో శాశ్వత అధికారిక భవనాలు ఏర్పాటు చేయాలి

బీఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి మండలం అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం పరిధిలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయ భవనాలు తక్షణమే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లంపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మల్లంపల్లి మండలం ఏర్పాటు జరిగిందని ఆయన తెలిపారు. మండల గెజిట్ విడుదలతో పాటు, ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించేందుకు మండల కేంద్రా నికి సమీపంలో అధికారిక భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల సహకారంతో సమకూర్చినట్టు పేర్కొ న్నారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా ఆ సమయంలో భవన నిర్మాణం నిలిచిపోయిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు శాశ్వత భవనాల నిర్మాణంపై చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. మండలం ఏర్పాటును తమ ప్రభుత్వం చేసినట్టుగా చెప్పుకుంటున్న మంత్రి సీతక్క, భవనాల నిర్మాణాన్ని మాత్రం విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తాత్కాలికంగా తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ఇన్‌చార్జ్‌ల ద్వారా నడుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి చిన్న పనికైనా ములుగు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందువల్ల మంత్రి తక్షణమే స్పందించి శాశ్వత కేంద్రీకృత భవనాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఇక రైతుల సమస్యలపై స్పందిస్తూ, రైతులు కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంటను ఐకేపీ కేంద్రాలు, రోడ్లపై పోసి రెండు నెలలు గడిచినా కొనుగోలు జరగకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వరి ధాన్యంపై మిల్లర్లు క్వింటాకు 10 కిలోల వరకు తరుగు పేరుతో కోత విధించడం అన్యాయమని, దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చీదర సంతోష్, మండల యువజన అధ్యక్షులు మొర్రి రాజు, సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్, యువ నాయకులు చోటు, సురేష్ పాల్గొన్నారు.

# ఐటీడీఏ లో ఉచిత వైద్య శిబిరం

### ప్రతి ఉద్యోగి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

### పిఓ లెనిన్ వాత్సల్ టోప్పో, ఐఏఎస్





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 23:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు మరియు సందర్శ కులకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ మరియు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 63 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ లెనిన్ వాత్సల్ టోప్పో, ఐఏఎస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఒత్తిళ్లకు గురికావడం సహజమని, తరచూ వైద్యపరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చికిత్స సులభతరం అవుతుందని సూచించారు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ శరీరంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో ముందుగా గుర్తించక పోవడంతో వ్యాధి తీవ్రతలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు . ప్రతి ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా ఆరోగ్య పరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడంలో స్క్రీనింగ్ సహాయపడుతుందని , ఆరోగ్య పరీక్షల ప్రయోజనాన్ని పొందేందుకు ఉద్యోగులందరినీ ప్రోత్సహించాలని మరియు ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం ద్వారా పనితీరును మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాగోరావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ,దబ్బకట్ల జనార్ధన్ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ , రాజ్ కుమార్ స్టాటిస్టికల్ ఆఫీసర్, శ్రీనివాస్ ఐ.టి.డి.ఏ. మేనేజర్. వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ అరవింద, పిల్లల వైద్యులు డాక్టర్ ప్రవంతి, డాక్టర్ సుధీర్ రెడ్డి జనరల్ ఫిజిషియన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, వాసం నరసింహారావు సబ్ యూనిట్ ఆఫీసర్, ఆర్. మహేందర్ ఎన్. హెచ్. ఎం. ప్రోగ్రాం మేనేజర్, ఎం. స్వామి ఫార్మసీ ఆఫీసర్, విజయ్ కుమార్ ఫార్మసీ ఆఫీసర్, అప్లాల్క్ వైకుంఠం, ల్యాబ్ టెక్నిషన్స్ శ్రీనివాస్,భాగ్యమ్మ హెల్త్ అసిస్టెంట్ ఆశ కార్యకర్తలు స్వరూప, విజయ, సరిత, అరుణ ,శారద పాల్గొన్నారు.

# ఘనంగా యువజన,క్రీడల వారోత్సవాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



:జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం శుక్రవారం యువశక్తితో కిక్కిరిసిపోయింది. ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ సాధన , కనెక్టింగ్ టాలెంట్ విత్ అపర్చునిటీస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు, క్రీడాకారులు, శిక్షణార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, టూరిజం పోలీస్ సిబ్బందితో కలిపి 500 మందికిపైగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ యువతలో అపార ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాల కొరత వల్ల చాలామంది వెనకబడుతున్నారని అన్నారు. యువత ప్రతిభను పరిశ్రమలు, సంస్థల అవసరాలతో అనుసంధానించే వేదికే ఉద్యోగ సాధనని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీలు మాత్రమే సరిపోవని, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని సూచించారు. అనిల్ కుమార్, రవి కుమార్ అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభ చాటగా, జూడోలో హర్షవర్ధిని, హెబా కాన్మీన్ పతకాలు సాధించారు. పెయింటింగ్ పోటీల్లో ఆర్. సింధు, ఎం. హర్షిత, సీహెచ్. హర్షిత విజేతలుగా నిలిచారు. డ్యాన్స్ పోటీల్లో సిరివల్లి, కే. వాణి, లహరి బృందం ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీపీసీ జనరల్ మేనేజర్ రవీందర్, ఆలేరు ఐటీఐ ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఏటీసీ ట్రైనింగ్ ఆఫీసర్ రఘునాథ్, మై భారత్ అధ్యక్షుడు అంబేద్కర్, యువజన సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది జానకిరాములు, మురళి, రేఖ, జయ, రాజశేఖర్, రేణుక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఏటూర్‌నాగారం వార్త

# పేదలకు న్యాయం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### కొత్త ఆసరా పెన్షన్లను దరఖాస్తు చేసుకోవాలి.

### చెట్టిపల్లి వెంకటేశ్వర్లు.



**మంగపేట మే23, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా, ఆసరాగా ఉండాలని పేదలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు ఆయన శనివారం ఒక ప్రకటన లో పునరుద్ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా రెండు లక్షల ఆసరా పెన్షన్లను ప్రారంభించనున్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క మంత్రివర్గం కలిసి ప్రారంభించనున్నారు. మంగపేట ప్రజలందరూ గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు తమకు సంబంధించిన గ్రామ పంచాయతీలో ఆసరా పెన్షన్ గురించి పంచాయతీ కార్యదర్శి దగ్గర దరఖాస్తు చేసుకోవాలని చెట్టిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆసరా పెన్షన్ లో వృద్ధాప్య పింఛను, వితంతు మహిళా, వికలాంగులు (దివ్యాంగులు) ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులు గల లబ్ధిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించు కోగలరని చెట్టిపల్లి వెంకటేశ్వర్లు కోరారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

### ఎంపీడీవో వరుణ్ కుమార్ వెల్లడి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** మండలంలోని చల్వాయి తెలంగాణ మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ గ్రూపుల్లో ప్రవేశాలు ప్రారంభ మయ్యాయని గోవిందరావుపేట ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్ తెలిపారు. లక్నవరం క్రాస్ రోడ్ సమీపంలో హైవే పక్కన ఉన్న ఈ మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీడియట్ విద్యతో పాటు నీట్,డబల్ ఐటి,వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. బాలికలకు హాస్టల్ వసతి కల్పిస్తున్నామని, డే స్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేని మధ్యతరగతి, నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. మీ చుట్టుపక్కల ఉన్న అర్హులైన విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని సూచించారు. ఇంటర్మీ డియట్‌తో పాటు 6 నుండి 10వ తరగతి వరకు కూడా అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఈ తరగతుల విద్యార్థులకు కూడా హాస్టల్ వసతి కలదు. ఆసక్తి గల వారు నేరుగా పాఠశాలను సంప్రదించవచ్చు.మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కుమార్ ను 8096350115 నంబర్‌లో సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

# ఎంఆర్పీ ధరలకే ఎరువుల విక్రయించాలి

**కేతేపల్లి, ప్రభాతవార్త ,మే 23,** రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం హెచ్చరించారు. కేతేపల్లి మండలంలోని భీమారం, తుంగతుర్తి, ఇనుపాముల, కేతేపల్లి గ్రామాల్లోని ఆదీకృత విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ వివరాలను రోజువారీగా అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒకే రైతుకు అధిక మొత్తంలో కాకుండా అవసరాన్ని బట్టి ఎరువులు విక్రయించాలని తెలిపారు. యూరియా బుకింగ్ కోసం రైతులు తమ ఫోన్ నంబర్లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులతో అప్‌డేట్ చేయించుకోవాలని కోరారు.




## భానుడి భగభగకు అల్లాడుతున్న జనం

**రాత్రివేళా తగ్గని వేడి గాలులు.. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి**

**ఆత్మకూరు ప్రభాతవార్త మే 23**

భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మునుపెన్నడూ లేని విధంగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ అగ్నికీలలు గక్కుతున్నాడు. ఉదయం 9 గంటలకే సూర్యుడు చూరచూరలాడుతుండడంతో గ్రామాల్లో జనం బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. పగటిపూట నడి నెత్తిన నిప్పుల కుంపటిలా ఎండలు మండిపోతుండగా, ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత పెరిగి మధ్యాహ్నానికి రోడ్లు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. జన జీవనంపై తీవ్ర ప్రభావం ఎండల తీవ్రతతో కార్మికులు పనులు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఉపాధి హామీ పనులు కూడా మందగించాయి. వీధి వ్యాపారుల ఉపాధిపై ప్రభావం పడుతుండగా,



వ్యాపార కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఇక రాత్రివేళల్లో కూడా ఉపశమనం లేకపోవడంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు సైతం 35 డిగ్రీల వరకు నమోదవుతుండడంతో ఇళ్లల్లో ఉండడం కష్టంగా మారింది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేడి గాలులు, అధిక ఉష్ణోగ్రతలతో ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారింది.

## ఐక్య పోరాటంతో బీసీ రాజ్యాధికారం సాధించుకుందాం

**.బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపకులు ఐతగోని రాఘవేంద్రగౌడ్ పిలుపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముగిసిన పాదయాత్ర**



**మే 23, ప్రభాతవార్త హన్మకొండ టౌన్**

:ఐక్య పోరాటాలతోనే బిసి రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపకులు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికారం సాధించే దిశగా ఈనెల 13న ఖిలాషాపూర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న కోట నుండి ప్రారంభమైన రాజ్యాధికార పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం ముగిసింది. ఈ సందర్భంగా హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారుగా 200 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. పాదయాత్రలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని, బీసీ నినాదం ను ప్రజలకు వివరించామని, స్వాతంత్రం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న వెనుకబడిన తరగతులు గానే (బీ సి) మిగిలిపోయామన్నారు. విద్య, వైద్యం ఉచితంగా అందాలన్నా, నిరుద్యోగ ులుగా ఉన్న మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్న, రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో బీసీల రాజ్యాధికారం ను సాధించుకుందాం అన్నారు. ఇప్పటికే అగ్రవర్ణ పాలకుల చేతిలో దగా పడిపోయి ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులు, యువకులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, కవులు, కళాకారులు, మేధావులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు బిసి రాజ్యాధికార పాదయాత్రకు మద్దతు తెలిపారన్నారు.రానున్న రోజుల్లో సభలు, సమావేశాలు నిర్వహించి బీసీల ఐక్యత కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిని కలుపుకొని ఉద్యమం చేస్తామన్నారు. ఈ రాజ్యాధికార పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. కూరపాటి రమేష్, జిల్లా ఇన్చార్జ్ వీరస్వామి, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

**మే 23, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

శనివారం సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరితను ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సికింద్రాబాద్ రీజినల్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం జరిగిందని టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అడ్మినిస్ట్రేషన్ గడ్డం తిరుపతి హనుమకొండ నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90 మెర్జ్ (1068) యొక్క సికింద్రాబాద్ రీజినల్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బాక యాదయ్య, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంఠం కృష్ణ, రాష్ట్ర చైర్మన్ ముని రాములు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు , రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ (అడ్మినిస్ట్రేషన్) గడ్డం తిరుపతి, రాష్ట్ర స్పోర్ట్స్ మెన్ పరకాల ప్రభాకర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆనందం , సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ ప్రెసిడెంట్ పి. రాజేందర్, బి. నరసింహా రావు , రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర నాయక్ , అంబ దాస్ , మహేంద్ర, కౌశాధికారి డోనియల్ తదితరులు ముఖ్య నాయకుల తో రీజినల్ కమిటిని బొకేలు



శాలువాలతో సన్మానించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంఠం కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గత 36 సంవత్సరాల నుండి ఈ యొక్క సంఘం ఎస్సీ ఎస్టీ ఉద్యోగాల హక్కుల కోసం పాటుపడతున్న ఏకైక సంఘం తమదేనని తెలియజేయడం జరిగింది. ఈ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి కట్టుగా ఉండాలని తెలియజేస్తూ ఇదే ఐక్యతతో సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు.

## విలేకరుల సమాజ సేవ ఎంతో ప్రశంసనీయం

**బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి కృష్ణ గౌడ్.**

**హసన్ పర్తి, మే 23, ప్రభాతవార్త.**

ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడంలో నిరంతరం కృషి చేస్తున్న విలేకరుల సేవ ఎంతో ప్రశంసనీయమని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణ గౌడ్ పేర్కొన్నాడు. హసన్ పర్తి మీడియా పాయింట్ ప్రతినిధులను శనివారం సన్మానించిన ఆయన విలేకరుల జీవన విధానంపై ఆవేదన వ్యక్తం చేశాడు. మీడియా పాయింట్ ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా పనిచేయుటకు ఒకటైన హసన్ పర్తి మండల పత్రిక మిత్రులను ఆయన అభినందించాడు. సమాజంలో ముఖ్యంగా మీడియా రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పత్రిక మిత్రుడు సైతం మార్పు చెందాలని ఆయన సూచించాడు. అధికార పార్టీలకు కొమ్ముకాకుండా పత్రికలు ఎప్పుడు ప్రతిపక్షం పాత్ర పోషించాలని ఆయన సూచించాడు. తమ కలం ద్వారా పేద ప్రజలకు, పీడత వర్గాలకు న్యాయం చేకూరే విధంగా అండగా ఉండాలని పత్రిక మిత్రులను కోరాడు. సన్మానం పొందిన వారిలో మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలక రాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి గోలే రవీందర్, ఈసీ మెంబర్స్ జక్కుల విజయ్ కుమార్, రామంచ మధుకర్ , కనుకుంట్ల సతీష్ ,ఎండి వాజిద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్ మార్కెట్‌లో మక్కల కొనుగోళ్లు రికార్డు 25,500 క్వింటాళ్లు సేకరణ

**కమలాపూర్: ప్రభాత వార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం సేకరణ కార్యక్రమం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో విజయవంతంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు సహకారంతో మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని ఏఎంసీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ తెలిపారు. ఏప్రిల్ 22న ప్రారంభమైన కొనుగోలు కేంద్రంలో గత నెల రోజుల వ్యవధిలోనే 620 మంది రైతుల నుంచి 48,915 బస్తాల్లో 25,500 క్వింటాళ్ల మక్కలను సేకరించి గోదాములకు తరలించామని ఆమె వివరించారు. ఈ ఏడాది మక్కల దిగుబడి భారీగా పెరగడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. “ఇప్పటికే 80 నుండి 90 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయి. సీజన్ ముగిసే నాటికి మొత్తం 30 వేల క్వింటాళ్ల వరకు కొనుగోళ్లు జరిగే అవకాశం ఉంది“ అని చైర్మన్ పేర్కొన్నారు. రైతులకు గోదాములు, రవాణా విషయంలో ఎక్కడా ఇబ్బంది కలగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నామని, జిల్లా అడిషనల్ కలెక్టర్, మార్క్‌ఫెడ్, ప్యాక్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, ఓపికగా ఉన్న రైతన్నలకు చైర్మన్ ఝాన్సీ రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతాంగం అండగా నిలవాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

**గిరిజన ప్రజాప్రతినిధికీ మంత్రి పదవి కేటాయించి పూర్తి క్యాబినెట్ హోదా కల్పించాలి ముఖ్యమంత్రికి లేఖ రాసిన బంజారా సంక్షేమ సంఘం**

**మే 23, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ గిరిజన ప్రజా ప్రతినిధిని కి మంత్రి పదవి కేటాయించి పూర్తి క్యాబినెట్ హోదా కల్పించాలని బంజారా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, అధ్యక్షులు గూగులోత్ సజన్ నాయక్, ఎల్ దాస్య నాయక్ లు ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ 1. బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో ప్రత్యేక “సంత్ సేవాలాల్ కార్పొరేషన్“ ఏర్పాటు కోసం క్యాబినెట్లో ప్రకటించి, వెంటనే కార్పొరేషన్ను ఏర్పాటు చేసి అవసరమైన నిధులు కేటాయించాలి. 2 .గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక “ఎస్టీ కమిషన్“ ఏర్పాటు చేసి ప్రత్యేక హోదా కల్పించాలి. 3. ఐటీడీఏ లు లేని గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక “ప్లెయిన్ ఏరియా డెవలప్మెంట్ ఏజెన్సీ“ ఏర్పాటు చేసి, అభివృద్ధి కోసం నిధులు కేటాయించలి. 4. గిరిజనుల అభివృద్ధి కోసం ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను కేటాయించలి, 2018 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న సబ్సిడీలు మరియు ఆర్థిక సహాయాలను వెంటనే విడుదల చేయాలి. 5. గిరిజన ఉద్యోగస్తులకు వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న పదోన్నతులను వెంటనే పరిష్కరించాలి. 6.ఎస్టీ గ్రామ పంచాయతీలకు రెవెన్యూ జి. పి లుగా ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు, అభివృద్ధి చేయాలి. 7.ట్రైబల్ ఏరియాలతో పాటు ప్లేన్ ఏరియాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు కూడా“ఇందిరమ్మ ఇండ్లు” పథకంలో ప్రతి నియోజకవర్గానికి అదనంగా 1000 ఇళ్లను కేటాయించాలి. తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, అధ్యక్షులు సజ్జన్ నాయక్, ఎల్. దాస్య నాయక్ లు ప్రభాతవార్తకు తెలియజేశారు

## కూరపాటి వెంకటనారాయణ కు ఘన సన్మానం

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ కారుడు,తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట్ నారాయణ ను తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.తెలంగాణ ఉద్యమ నిర్మాత,



అలుపెరుగని ఉద్యమకారులు ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు.నూతనంగా తెలుగు అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ఉద్యమకారులు వారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యమ తొలి కాలం నుండి ప్రొఫెసర్ లు కొత్తపల్లి జయ శంకర్,బియ్యాల జనార్ధన్,గద్దర్,కాళోజీ నారాయణ రావు,భూపతి కృష్ణమూర్తి లతో తెలంగాణ ఆకాంక్షల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి వెంకట్ నారాయణ సార్ అని కొనియాడారు.తెలుగు అకాడమీ చైర్మన్ పదవి దక్కడం ఉద్యమకారులందరికీ గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వంలో అధికారిక పదవిలో కొనసాగుతున్న అతను దౌత్యకారునిగా వ్యవహరిస్తూ,తొలి నుండి రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వారు కోరారు.కూరపాటి వెంకటనారాయణ ను సన్మానించిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ముఖ్య నాయకులు డాక్టర్ కేడల ప్రసాద్,ఐతం నగేష్,రుద్రోజు నవీన్,నవరత్న ఆనంద్ గౌడ్,సయ్యద్ గౌస్,ఎండి అస్లాం,మఎండి ఆజీ,అంకుష్ వా ఆలి,రామ్ కుమార్, జి. రవీందర్,టి.మార్కండేయ, స్వర్ణలత,దేవి,పద్మ,జన్ను భాగ్య,బొల్లు లక్షి ్మ,జి స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి



అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,హన్మకొండ జిల్లాకలెక్టర్,ఇంచార్జ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్,జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8నుంచి ఎంబీఏ-4సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ ఎంబీఏ-4 సెమిస్టర్ (రెగ్యులర్, ఇమ్ప్రూవేమెంట్, ఎక్స్ విద్యార్థులు) పరీక్షల టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణఅధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 8నుంచి ప్రారంభమై 20వ తేదీతో మధ్య ప్రతీరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని వారు ప్రకటన ద్వారా తెలిపారు.

## సంస్కృత విభాగంలో ధనలక్ష్మీ కోమాకుల కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంస్కృత విభాగానికి చెందిన పరిశోధకురాలు ధనలక్ష్మీ కోమాకులకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు



విశ్వవిద్యాలయ రీసెర్చ్ కోఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ తెలిపారు. సంస్కృత విభాగ పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య పి.వరప్రసాద మూర్తి మార్గదర్శకత్వంలో "తైలపాయికా ఫిరదౌసి కావ్యయోః సమీక్షాత్మకం అధ్యయనం (ఆచార్య రవ్వా శ్రీహరీ మహోదయేనాహూదితయోః)" అనే అంశంపై ధనలక్ష్మీ తనపరిశోధన గ్రంథాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు. హన్మ కొండకు చెందిన డాక్టర్ ధనలక్ష్మీ కోమాకులకు ప్రస్తుతం హన్మకొ ండలోని మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంస్కృత ఉపన్యాసకురాలిగా సేవలందిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ధనలక్ష్మీ కోమాకులకు ను అభినందించారు.

## లైవ్‌స్టాక్ చైర్మన్‌కి అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

తెలంగాణ లైవ్‌స్టాక్ ఏజెన్సీ చైర్మన్‌గా నియమితులైన సింగం చరణ్‌కౌశిక్ యాదవ్‌కి ప్రజావేదిక రాష్ట్రచైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు హైదరాబాద్



కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థిగా ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ రాష్ట్రఅధికార ప్రతినిధిగా పనిచేసిన బలహీనవర్గాలకు చెందిన చరణ్‌కౌశిక్ యాదవ్‌ని చైర్మన్‌గా ఎంపికచేయటం విద్యార్థి ఉద్యమనాయకుడికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. మిత్రుడు చరణ్ కౌశిక్ కి మరిన్ని ఉన్నత అవకాశాలు దక్కాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా చరణ్‌కౌశిక్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలఉత్పత్తి తక్కువగా ఉండటంవలన పాలకొరత, కల్తీ పెద్దఎత్తున జరుగుతుంది కాబట్టి పాలదిగుబడి పెంచే చర్యలతోపాటు లైవ్‌స్టాక్ ఉత్పత్తిని పెంచడానికికూడా భవిష్యత్తులో చర్యలు చేపడతామని తెలియజేశారు.

## కొమ్మాల పశువుల సంతను సందర్శించిన డిసిపి అంకిత్ కుమార్ .

**గీసుగొండ ప్రభాతవార్త**

ఈరోజు వరంగల్ డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్, ఏసీపీ మామునూర్ ఇరువురు కొమ్మాల పశువుల సంతను సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యాపార విక్రయాలను పరిశీలించారు. వ్యాపారులు, సిబ్బందికి తగు సూచనలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదులు, వాటి పురోగతి, కేసుల పరిశోధన, అరెస్ట్ వివరాలను సమీక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మామునూర్ వెంకటేష్, సీఐ విశ్వేశ్వర్, ఎస్సై అనిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామన్), ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో గ్రాఫర్) ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన మే 25 వరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక



ప్రకటనలో తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరా మెన్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఏపీ,తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా పబ్లిసిటీ ఆసిస్టెంట్స్ ( ఫోటోగ్రఫర్)కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లమా లేదా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి జర్నలిజం లో డిప్లొమా అర్హత గల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి అర్హత గల అభ్యర్థులు వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మే 25 సోమవారంసాయంత్రం 5:00 గంటల లోపు విద్యార్హతల జీరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పద్మ అవార్డులు-2027 కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు/సిఫార్సులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడనున్న పద్మ అవార్డుల కోసం అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రశంసాపత్రాలతో కలిసి 30.06.2026 లోగా సమర్పించాలని సూచించారు.ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు.గణతంత్ర దినోత్సవం -2027 సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను కోరిందన్నారు.అర్హత కలిగిన వ్యక్తుల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ లో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తుల సమర్పణ కు సంబంధించిన పూర్తి వివరాలు awards.gov.in!!! లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## మంగ్యా నాయక్ ను పరామర్శించిన నేతలు

**నెల్లికుదురు మే 23 ప్రభాతవార్త :**

అనారోగ్య కారణాలవల్ల హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ తండ్రి మంగ్యా నాయక్ ను శనివారం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తో కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షి ంచారు ఈ సందర్భంగా వారి వెంట తొర్రూర్ ఏఎంసీ డైరెక్టర్ కాలేరు మల్లేశం, ఉప సర్పంచ్ గన్న హరీష్, నాయకులుగూదే యుగేందర్, వెటర్నరీ డాక్టర్ మోరపాక రవీందర్ తదితరులు ఉన్నారు






# అంతర పంటల ద్వారా అధిక దిగుబడులు

**నల్లబెల్లి, మే 23, ప్రభాతవార్త**

పంట సాగులో అంతర పంటల సాగు చేయడం వలన రైతులు అధిక దిగుబడులు పొందడంతో పాటు భూసారం పెంచుకొని భూతల్లిని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత పేర్కొన్నారు. మండలంలోని దస్తగిరిపల్లి గ్రామములో శనివారం ఏరువాక రైతు సాగుబడి కార్యక్రమాం సర్పంచ్ పులి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి బన్న రజిత మాట్లాడుతూ మొక్కజొన్న, వరి చొప్ప కాల్చకుండా రోటోవేటర్ తో సింగిల్ సూపర్ ఫోస్ఫేట్ వేసుకుని లేదా వేస్ట్ డికంపోజర్ వేసి దున్ను కోవాలని ఆమె రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల సేంద్రియ



కర్బణం శాతం తగ్గకుండా ఉంటు భూసారం మరింత పెరుగుతుంది అన్నారు, అలానే పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ, పెసర్లు వేసుకుని వరి పొలం దున్నుకోవాలి దీని వల్ల రసాయన ఎరువులు వాడకం తక్కువ చేయవచ్చు అన్నారు. పంట మార్పిడి తోపాటు పప్పు జాతి దినుసులు సాగు ఎక్కువ చేయాలన్నారు. పత్తి, మిరప మక్క చేనులో పప్పుజాతి మొక్కలు అంతర పంటగా వేయడం వలన ఖర్చు తక్కువ, నెలసారం పెంచడం, మిత్ర పురుగులు అధికంగా రావడం జరుగుతుందన్నారు, అలానే రసాయినాక ఎరువు వాడకం, పురుగు మందులు తగ్గించి ఆహార పంటలు పండించే విదంగా రైతులు ముందుకు రావాలని ఆమె కోరారు, అనంతరం స్థానిక సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తో పాటు అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు ఇచ్చే కందుల ను తప్పకుండ రైతులు పండిచాలని ఆయన అన్నదాతలను కోరారు. కార్యక్రమములో ఏఈఓ శివ కుమార్, స్థానిక రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, మే 23, ప్రభాతవార్త**



మండలంలోని ముచ్చింపుల తండా గ్రామానికి చెందిన మచ్చిక రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ మచ్చిక రవి ఆధ్వర్యంలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ భూక్య శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు 50 కేజీల బియ్యంతో పాటు 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డా.ఎం.మధు అన్నారు. శనివారం జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై మండలంలోని ముగ్ధంపురం గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చునని, పంట మార్పిడి పాటించడం ద్వారా స్థిర ఆదాయం పొందవచ్చునని పత్తి తీసిన తర్వాత పెసర, మినుము పంట వేసుకోవాలని సూచించారు, అలాగే మార్కెట్లో లాభసాటిగా ఉన్న వరి రకాలు అయిన (కే.ఎన్.ఎం 1638, ఆర్.ఎన్.ఆర్. 15048, సాంబ మసూరి, డబ్ల్యు.జి.ఎల్. 962, డబ్ల్యు.జి.ఎల్ 44, కే.ఎన్.ఎం.118) రకాలను పండించడం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, సేంద్రియ



పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి పచ్చిరోట్ట ఎరువులైన జిలుగు, జనుము, పిల్లి పెసరను వేసుకోవాలని తెలిపారు. తర్వాత మండల వ్యవసాయ అధికారి టి. కృష్ణకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చు తగ్గించుకుని వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి అన్నింటిలో ముందంజలో ఉండాలని కోరారు. వ్యవసాయంలో ప్రతి రైతు పి. ఎస్. బి. మరియు రైజోబియం అనే జీవన ఎరువులు వాడాలని సూచించారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సమగ్ర వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. ప్రతి రైతు వరికి ముందు పచ్చి రొట్టె ఎరువులను సాగు చేసుకోవాలని సూచిస్తూ, జనుము, జీలుగా విత్తనాలు 50 సబ్సిడీ మీద వ్యవసాయ శాఖ తరపున ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ విధిగా పచ్చిరొట్ట ఎరువులను వారికి ముందు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సిహెచ్. స్వరూప ఒదయ్య, పాత ముక్తంపురం సర్పంచ్ కరుణాకర్ ఏ.ఈ.ఓ ఎం. అశోక్, సాగర్, బీఎస్సీ రెండవ సంవత్సరం స్టూడెంట్స్ పి.వైష్ణవి, ఎ.ఉషస్వినితేజ మరియు 80 మంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో విజ్‌డమ్ విద్యార్థుల ప్రతిభ

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**



పాలిసెట్ 2026 ప్రవేశ పరీక్షల్లో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన షేక్ ఫర్మాన్‌షా రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావెద్ తెలిపారు. ఈ విద్యార్థి 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించినట్లు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఫర్మాన్‌షా మాట్లాడుతూ కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో రాణించి భవిష్యత్తులో ఐఏఎస్ కావడం తన లక్ష్యమని తెలిపారు. తన విజయానికి నిరంతరం కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. షేక్ అర్మాన్ షా స్టేట్ 48వ ర్యాంకు, గౌతమ్ స్టేట్ 350 వ ర్యాంకు సాధించగా, 2000 ర్యాంకు లోపు 12 మంది విద్యార్థులు సాధించినట్లు డైరెక్టర్ జావెద్ తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, హై స్కూల్ ఇన్చార్జి హారిక, వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, సతీష్ కుమార్, రఘుపతి రెడ్డి, బి రవీందర్, వెంకటేశ్వర్లు, నవీన్, ఎల్ రవీందర్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికిఆర్థిక సహాయం



**ఖానాపురం, మే 23, ప్రభావార్త**

ధర్మరావుపేట గ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన పిసరి రంజిత్ కుటుంబానికి గ్రామస్తులు నిలిచారు. గ్రామ ప్రజలు రూ.42 వేలు, గ్రామంలోని నేతాజీ యువజన సంఘం బాధ్యులు రూ. 20వేలు, పదవ తరగతి మిత్రులు రూ.20 వేలు మొత్తం 82 వేల రూపాయలను రంజిత్ కుమార్తె అయిన హయాంషీ పేరుమీద పోస్ట్ ఆఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఈ డబ్బులను డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం బాధ్యులు కుస కుమారస్వామి, గాజె కుమారస్వామి, ఇంతల సోమన్న వార్డు సభ్యులు కొనుకటి మోహన్ గ్రామస్తులు వల్లే శ్రీనివాస్, ముదురు కుమారస్వామి, కోడిమాల సురేష్, ముదురు రాంబాబు, భానోత్ అనిల్, తండా రమేష్, విలేజ్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి తోట రవి, పంచాయతీ కార్యదర్శి అనిత పాల్గొన్నారు.

# కారాగారంలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్

**నర్సంపేట, మే 23, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రత్యేక మహిళా కారాగారంలో లీగల ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.ప్రదీప్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్ప్ డెస్క్ ఖైదీలకు చట్టపరమైన సహాయాన్ని మరింత వేగంగా, సులభంగా అందించే లక్ష్యంతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి కారాగారంలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ములాఖత్ ప్రక్రియ సరళీకరణ జైలుకు వచ్చే ఖైదీల కుటుంబ సభ్యులు, బంధువుల "ములాఖత్" ప్రక్రియను సులభతరం చేయడం ఈ డెస్క్ ప్రాథమిక విధిగా తెలిపారు. ముఖ్యంగా మహిళా సంరక్షకులు, వృద్ధ తల్లిదండ్రులు, వికలాంగులు, ఆర్థికంగా



వెనుకబడిన వారు, తరచుగా కనీస న్యాయ పరిజ్ఞానం లేకుండా, సందర్శకుల వైపు నుండి ఎటువంటి వ్యవస్థీకృత మద్దతు లేకుండా వస్తారు. ములాఖత్ కోసం వచ్చే సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిబంధనలపై ఇక్కడ అవగాహన కల్పిస్తారు. ఖైదీలను కలవడానికి వచ్చే వారికి అవసరమైన చట్టపరమైన సహాయం మార్గదర్శకత్వం ఇక్కడ లభిస్తుంది అని తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా అర్హులైన ప్రతి ఖైదీకి ఉచితంగా లీగల్ అడ్వైజ్ (న్యాయ సలహాలు) అందించడం జరుగుతుందని సూచించారు. ప్రైవేట్ న్యాయవాదులను పెట్టుకోలేని వారి కోసం ప్రభుత్వ ఖర్చులతో ప్యానెల్ లాయర్లను కేటాయించే బాధ్యతను ఈ డెస్క్ తీసుకుంటుందని వివరించారు. ఖైదీల కుటుంబాలు బెయిల్ ఏర్పాటు చేయడం, పత్రాలను భద్రపరచడం, కోర్టులకు హాజరు కావడం, కేసులను అనుసరించడం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట న్యాయమూర్తులు యం.డి.యూసుఫ్, గిరిధర్, అసిస్టెంట్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.రజినీ, జైలు సందర్శక న్యాయవాది టి.సునిత, ఇంఛార్జి సూపరింటెండెంట్ యన్.ప్రభాకర్ రెడ్డి, ఖైదీలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, మే 23, ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో తాల్లూరి ప్రసన్న అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి



నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచ్ గడుదుల కుమార్, కొండయ్య కారింగుల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహామండలేశ్వర ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్ కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

## మహారాజ్‌ను సంప్రదాయ పూర్ణకుంభ స్వాగతంతో ప్రత్యేక అభిషేకాలు, పార్వతి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు ఆశీర్వచనాలు

**మహాదేవపూర్, మే 23, ప్రభాతవార్త** మహామండలేశ్వర ఆచార్య సంజీవ (సంవిదానంద) సరస్వతి మహారాజ్ ఈరోజు ఆలయ దర్శన వైభవంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ సమీపంలోని సరస్వతి నదిలో పుణ్యస్నానం అనంతరం మహారాజ్ ఆలయానికి చేరగా అర్చకులు సంప్రదాయబద్ధంగా వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహారాజ్ ఆల రావడంతో మొదట స్వామివారిపై ప్రత్యేక అభిషేకాలు నిర్వహించబడ్డాయి. వేద పండితుల మంత్రోచ్చారణలతో అర్చనలు, నైవేద్యాలు, ప్రత్యేక హోమ కార్యక్రమాలు అయ్యాయి. స్వామివారిని ప్రత్యేక దర్శనం చేసి భక్తులకు ప్రత్యేక తీర్థాభిషేకాలు అందించారు. ఆలయ పరిసరంలోని పార్వతి (శుభానంద) దేవి ఆలయంలో కూడా మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ కూడా సంప్రదాయ పద్ధతుల ప్రకారం అర్చనలు, దీపారాధన జరిగాయి. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో మహారాజ్ అర్చకులు, భక్తుల ముందుగా ధార్మిక సందేశం ప్రసంగించి ఆశీర్వచనాలు ప్రసాదించారు. శ్రీచరణాల పర్యటనలో మహారాజ్ స్థానికు లందరికీ సానుభూతి, సౌహార్దం, ధర్మపాలనకు ప్రత్యేకంగా హితవక్త వ్యాలు చెప్పారు. ఆలయం తరపున స్వామివారి శేష వస్త్రాలను మహారాజ్‌కు సన్మానంగా అందజేశారు. ప్రాంత ప్రజల అభిప్రాయం: ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు మరియు స్థానిక శాఖల ప్రతినిధులు మహారాజ్ ప్రత్యేకంతం,



పూజా విధులు అత్యంత శ్రద్ధగా, భక్తిపూర్వకంగా జరిగాయని, ప్రత్యేకంగా పుణ్యస్నానం మరియు ఆశీర్వచనాలు మన్ననీయమైనవని సూచించారు. భక్తులు ఈ సందర్భాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో ప్రేరణగా భావించారు. మొత్తం సంఘటన ముగింపు: సాయంత్రానికి మహారాజ్ ఆలయం సమక్షంలో మరికొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం పూర్ణం చేశారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రశాంతతతో, సంప్రదాయ ఆదిత్యాల ప్రకారం విజయవంతంగా ముగిసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, ఆర్జేసీ రామకృష్ణ, ఈవో మహేష్ సహ ఆలయ అధికారులు, వేద పండితులు, సంఘం ప్రతినిధులు, భక్తులు ఈ పాల్గొన్నారు.

# రేగొండ తాసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్



**రేగొండ మే 22 ప్రభాతవార్త :** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న రేగొండ తాసిల్దార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. రేగొండ మండల కేంద్రం లో గత రెండు సంవత్సరాల నుండి తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక అక్రమాలకు పాల్పడు తున్న తాసిల్దార్ శ్వేతారావు పై చర్య తీసుకోవాలని శనివారం రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో భూమి పట్టాల గురించి, గిఫ్ట్ డిడి గురించి వచ్చిన వ్యక్తుల దగ్గర లేని పోనీ కొరివిలు పెడుతూ ఎకరానికి ఇంత అని డిమాండ్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఎమ్మార్వో పై చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. డబ్బులు ఇచ్చిన వారికే భూమి పట్టాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాటారం మండలానికి చెందిన ఓసి కులానికి చెందిన వ్యక్తికి డబ్బులు తీసుకొని బీసీ కుల సర్టిఫికెట్ అందించినప్పటికీ తాసిల్దార్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారు, బీసీ ఎస్సీ ఎస్టీ కులాలవారు ఏదైనా పనిమీద తాసిల్దార్ కార్యాలయానికి వస్తే లేని పోనీ విషయాలు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు తాసిల్దారుపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్ కు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు వినతి పత్రం ఇచ్చిన స్పందించకపోవడం హేయమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా తాసిల్దార్ శ్వేతారావు పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మొగుళ్లపల్లిలో ఘోర ప్రమాదం

## వంద క్వింటాళ్ల మొక్కజొన్న దగ్ధం

## బాధిత రైతులను పరామర్శించిన

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, మే 23:మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన రైతులు వనపర్తి మొండయ్య, కదుర్ల కొమురయ్య, మేకల రాజ్ కుమార్, నైనాకంటి కృష్ణారెడ్డిలకు చెందిన సుమారు 100 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం ఈ ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిదైంది. కష్టపడి చేతికొచ్చిన పంట అగ్నిపాలు కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ఎల్లారెడ్డిపల్లికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన బాధిత రైతులను ఆయన ఓదార్చి పరామర్శించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి గండ్ర సత్యనారాయణ రావు ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో చిన్న అజాగ్రత్త కూడా భారీ అగ్ని ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రైతులు తమ పొలాల్లో పంట అవశేషాలను, వరి కొయ్యలను నిర్లక్ష్యంగా తగులబెట్టవద్దని సూచించారు. రైతులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తమ పంటలను కాపాడుకోవాలని కోరారు.ప్రమాదవశాత్తు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలిసెట్ ఫలితాల్లో న్యూ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**నల్లగొండ, మే 23, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణ కేంద్రంలోని యటకన్నరెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాల విద్యార్థి నేలపట్ల లోకేష్ కుమార్ పాలిసెట్ 2026 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 120 మార్కులకు 118 మార్కులు పొంది 35వ ర్యాంక్ సాధించాడు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి లోకేష్ కుమార్ సాధించిన ఈ విజయం ఎంతో గర్వకారణమని కొనియాడారు. ఉపాధ్యా యుల నిరంతర పర్యవేక్షణ, పాఠశాల రూపొందించుకున్న ప్రత్యేక విద్యా ప్రణాళిక, మరియు క్రమశిక్షణతో కూడిన కృషితోనే ఈ ర్యాంక్ సాధ్యమైందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని




పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు తమ విద్యాసంస్థ కట్టుబడి ఉంటుందని, ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో కూడా న్యూస్ విద్యాసంస్థ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని ఆయన వివరించారు. ర్యాంక్ సాధించిన లోకేష్ కుమార్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరియు 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుబెల్లి స్పందన, మరియు ఉపాధ్యాయులు పర్వత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కవిత పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# హిందువులు ఐకమత్యంగా ముందుకు వెళ్లాలి

## ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంఘం

## బాలక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి



**గణపురం, మే 23,ప్రభాతవార్త,** హిందువులంతా ఐక్యమత్యంగా ముందుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఆసన్నమయ్యాయని ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంఘం బాలక్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో పట్టాభిరామాలయ శ్రీరామ భజన మండలి సభ్యులు బటికే స్వామి అధ్యక్షతన హిందు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందువులు ఒక తాటిపైకి వచ్చి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో బుర్ర సదయ్య భూపాలపల్లి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ పట్టాభిరామ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బండారి శంకర్ మాదాసు మొగిలి గౌడ్ రామస్వామి ఉయ్యాల భిక్షపతి గౌడ్ రావుల సురేష్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్ మాదాసు అర్జున్ గౌడ్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్ మూల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయం కోటగుళ్లలో క్లీన్ డే

గణపురం, మే 23,ప్రభాత వార్త,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా జిల్లా టూరిజం, పురావస్తు శాఖ లో ఆధ్వర్యంలో గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం క్లీన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కోటగుళ్లలో పరిసరాలను క్రీడాకారులు చెత్త చెదారం తొలగించారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ ఏడి బుజ్జి సెక్యూరిటీ నల్లగొండ రాజు గౌడ్ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల మ్యాపింగ్‌లో మహబూబాబాద్ జిల్లా మొదటిస్థానం

-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 92.24 శాతం మ్యాపింగ్ చేసి మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉంటే ఓటర్లు ఆధారాల కోసం ఎలాంటి ధృవపత్రాలు చూపాల్సి అవసరం లేదన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు, భారత ఎన్నికల చట్టం ప్రకారం ఓటరు జాబితా తయారు చేయడం జరుగుతుందని సవరణలకు పూర్తిగా అధికారం కలిగి ఉందని ఓటరు జాబితా సమగ్రతను కాపాడడానికి కమిషన్ ప్రతి ఎన్నికలకు ముందు, అవసరాన్ని బట్టి ఓటరు జాబితా సవరణకు ఆదేశించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజలు తరుచుగా వలసలు వెళ్లడం వలన ఓటరు జాబితాలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని మరణించిన ఓటర్ల పేర్లు తొలగించడం తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఈ మేరకు అర్హులైన పౌరుడు ఓటరు జాబితా నుండి తప్పిపోకుండా అలాగే అనర్హుడు కూడా ఓటరు జాబితాలో చేర్చబడకూడదని లక్ష్యంతో ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణను ప్రకటించిందని అన్నారు. ఎస్ఐఆర్ సవరణ కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు మార్నేని వెంకన్న, సురేష్‌నాయుడు, శ్యామ్‌లోయశర్మ, చక్రపాణి, పవన్ కుమార్, సూపరింటెండెంట్ కిరణ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

## పొగాకు రహిత సమాజం కోసం కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



స్థానిక ఉమా శంకర్ గార్డెన్స్‌లో పొగాకు వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించే ఒక వ్యతిరేక కరపత్రాన్ని జిల్లా వైద్యాధికారి (డి ఎం ఎచ్ ఓ) డాక్టర్ సుజాత, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ గారు కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ..బుర్రా భాస్కర శర్మ.. మాట్లాడుతూ.. పొగాకు వాడకం వల్ల అనేక రోగాలు, అనర్థాలు వస్తాయని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సమాజంలో ఇలాంటి మంచి అవగాహన కల్పించడానికి ముందుకు వచ్చిన సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం ను ఆయన అభినందించారు. అనంతరం ..డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సుజాత.. మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన పొగాకు అనే పదార్థానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరపత్ర రచయిత తవుటు రాంచంద్రం, శ్రీదేవి, ఊటూరి అశోక్ బాబు, రమ మరియు పురాణ ప్రవచనాలు వినడానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా జాతీయ హరితదళం మరియు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో బాగంగా పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ కాలనీ లో కొనసాగుతున్న వేసవి శిబిరం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా హరితదళం కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, నీరువిద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అలాగే ఒక్కో విద్యార్థి తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ పక్షాన ప్రశంసా పత్రాలు, బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి,ప్రభాకర్, సమ్మర్ క్యాంప్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్థిక చేయూత అందించాలి

గార్ల,మే23,ప్రభాతవార్త:



నందమూరి తారకరామారావు టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి వారి వీరాభిమానిగా ఉంటున్న మేడపల్లి దశరథ్ ప్రస్తుతం ఆర్థిక, అనారోగ్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నాడని ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. తన 15సంవత్సరాల నుండి ఎన్‌టిఆర్ సినామాలకు ఆకర్షితులై క్షౌర వృత్తి చేసకుంటూనే ప్రతి సంవత్సరం రామారావు జన్మదిన వేడుకలను సొంత ఖర్చులతో జరిపేవాడని, పార్టీ ఆవిర్భావం సమయంలో నేరుగా హైదరాబాద్ వెళ్లి ఎన్.టి. రామారావును కలసి ఆ రోజుల్లోనే సభ్యత్వం తీసుకొని పార్టీ అధికారంలోకి లేని సమయంలో కూడా పార్టీని వీడని నిజాయితీ పరుడన్నారు. నాడు గార్లలో పాదయాత్ర సమయంలో ఎన్.టి.ఆర్ వెంటే ఉన్నారని, ఎన్‌టిఆర్ మరణించిన సమయంలో గార్లలో స్వయంగా కర్మకాండలు నిర్వహించి అన్నదానం చేసి గుండు చేయించుకొని వీరాభిమానం చాటాడన్నారు. వయసు మీద పడడంతో ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని పార్టీ తరుపున ఆర్థికంగా ఆదుకోవాలని, టిడిపి పార్టీ చొరవ తీసుకొని పార్టీ తరుపున సంక్షేమ నిధి కేటాయించాలని కుటుంబ సభ్యులు, టిడిపి పార్టీనాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## బయ్యారం సొసైటీలో జీలుగు విత్తన నిల్వల పరిశీలన

-మండల వ్యవసాయ అధికారి కే.రాజు

బయ్యారం,మే23,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ క్షేత్రాన్ని శనివారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పచ్చిరొట్ట ఎరువు విత్తనాల నిల్వలు, పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు పంపిణీ చేయుటకు 500సంచుల జీలుగు విత్తనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విత్తనాల నాణ్యతను నిర్ధారించుటకు దైంచా విత్తనాల సర్వీస్ శాంపిల్స్ సేకరించి వాటిని స్వచ్ఛత, తేమశాతం, మొలక శాతం పరీక్షల నిమిత్తం వరంగల్ విత్తన పరీక్ష ప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు. భూమి సారాన్ని పెంపొందించుటకు, సేంద్రియ కార్బన్ శాతాన్ని మెరుగుపరుచుటకు, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుటకు రైతులు జీలుగ పచ్చిరొట్ట ఎరువును వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రైతు సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్,మే23,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంటను విక్రయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ ఉక్యానాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే వికసిత్ భారత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యానికి ఇప్పటి వరకు కాంటాలు పూర్తికాకపోవడం దురదృష్టకరం అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి రైతులను మోసం చేసిందన్నారు. ఐకేపి కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాలను కోరారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ టౌన్,మే23,ప్రభాతవార్త:



కోర్టులో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి జూన్ 20న నిర్వహించబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. శనివారం జిల్లా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వలన కక్షిదారుల సమయం వృధా కాకుండా కోర్టు ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఇక్కడ వెలువడే తీర్పుకు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన గుర్తింపు ఉంటుందని దీనిపై మరల అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తద్వారా వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించి సత్వర న్యాయం అందించే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిప్పంటుకొని రెండు ఎకరాల జమాయిల్‌తోట దగ్ధం

-సిబ్బందితో కలసి మంటలను అదుపులోకి తీసుకొచ్చిన సీఐ రవీందర్

బయ్యారం,మే23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని రెండు ఎకరాల జమాయిల్ తోట దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు మొక్కజొన్న పంట వ్యర్థాలకు నిప్పు పెట్టగా పక్కనే ఉన్న చల్లగుండ్ల వెంకటనారాయణ జమాయిల్ తోటకు నిప్పు అంటుకొని రెండు ఎకరాల తోట దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న గార్ల, బయ్యారం సీఐ రవీందర్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అదేవిధంగా పెట్రోల్ బంక్ వద్ద చింతల వెంకటనారాయణ మొక్కజొన్న చేనులో మంటల వ్యాప్తి చెందడంతో హుటాహుటిన ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించి మంటలను అదుపులోకి బంక్ దగ్గర పెను ప్రమాదం జరుగకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించిన సీఐ రవీందర్, ఎస్సై ప్రశాంత్‌బాబును పలువురు అభినందించారు.

## ఈనెల 25న రీజియన్ లోని అన్ని డిపోల వద్ద విశ్రాంతి ఉద్యోగులగేట్ ధర్నా

*మే 23, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :*

ఈనెల 25న వరంగల్ రీజియన్ లోని 9 డిపోల వద్ద తమ సమస్యల పరిష్కారం కోసం గేట్ ధర్నా నిర్వహించాలని వరంగల్ రీజియన్ విశ్రాంతి ఉద్యోగుల సారధ్య కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. అదే రోజు రీజియన్ లోని హెడ్ క్వార్టర్ లో మూడు డిపోల గేట్ ధర్నా అనంతరం వరంగల్ రీజినల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించాలని, మరియు వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్ లకు కూడా వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించినట్లు విశ్రాంతి ఉద్యోగ సార్థ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి రవీందర్, పి. మనోహర్, యం.ఎస్.రావు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి, యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఇంతవరకు తమకు రావలసిన బకాయలు రాలేదని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా తిరిగి అన్ని డిపోల వద్ద ధర్నా నిర్వహించి యాజమాన్యానికి, కలెక్టర్ లకు మెమోరాండాలు సమర్పించాలని నిర్ణయించినట్లు వారు తెలియజేశారు. కాబట్టి రీజియన్ లోని విశ్రాంతి ఉద్యోగులు తమ డిపోల వద్ద అధిక సంఖ్యలో పాల్గొని గేట్ ధర్నా నిర్వహించి డిపో మేనేజర్లకు వినతి పత్రం సమర్పించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సారధ్య కమిటీ నాయకులు పెద్దిరెడ్డి రవీందర్, ఎం. అశోక్ రావు పి. మనోహర్ యం.ఎస్. రావు, ఆర్ సాయిలు, బుర్ర రమేష్, విశ్వనాథం, సిహెచ్ సోమయ్య, యం ముత్తయ్య గౌడ్, జి యాకయ్య, ఎం. శివాజీ, పి. రాజేందర్, కె ఎస్ రెడ్డి, కే. సదయ్య, ఏ వై స్వామి, బి.ఎన్.రావు, జి. బిక్షపతి, కే. ఎల్లయ్య, పంజాల వెంకన్న, కె వై రెడ్డి, ఎల్ ఆర్ రెడ్డి తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు.

## ఉప సర్పంచుల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా చెన్నబోయిన రవి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

*రాయపర్తి ప్రభాతవార్త మే 23*

తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాయపర్తి మండలం మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ చెన్నబోయిన రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.గ్రామస్థాయిలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంఘ బలోపేతానికి చురుకైన పాత్ర పోషిస్తున్న రవి యాదవ్ కి ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు ఉప సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చెన్నబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.."నాపై విశ్వాసం ఉంచి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి, తోటి ఉప సర్పంచులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఉప సర్పంచుల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ ఎన్నికతో మహబూబ్‌నగర్ గ్రామంతో పాటు రాయపర్తి మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.




## కళ్ళకు గంతలు కట్టి విఓఏల సమ్మె

*తల్లాడ, మే 23, ప్రభాతవార్త*

విఓఏల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక రింగ్ రోడ్డు సమీపంలో చేస్తున్న సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేయాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేసినా నేటి వరకు సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. ఏన్నో ఏళ్ళ నుండి వెట్టిచాకిరి చేస్తున్నామని, తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని సంఘం నాయకులు ఆరోపించారు. దీక్షా శిబిరాన్ని సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పేరసాని వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విఓఏ లు కళ్ళకు నల్ల రిబ్బన్లు ధరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వరపర్ల దుర్గ, వెంకటలక్ష్మి, ప్రసన్న, అరుణ, కె. పుష్ప, ఎన్. అనసూర్య, డి. భాను, వి. కళావతి, మాధవి, జయలక్ష్మి, సుజాత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఈగ్రామ్ స్వరాజ్, జీపీడీపీ ప్రణాళికలపై అవగాహన.

*గీసుగొండ ప్రభాతవార్త*

గీసుగొండ మండలంలోని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, నిధుల వినియోగంలో పారదర్శకతే లక్ష్యంగా గ్రామ సభలో ఆమోదించిన గ్రామభివృద్ధి ముందస్తు ప్రణాళికలను పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్ లు సమన్వయంతో ఆన్ లైన్ లో నమోదు చేయాలనీ వరంగల్ డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి అన్నారు.గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్ వినియోగం, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఆన్‌లైన్ పేమెంట్లు డిజిటల్ సిగ్నేచర్,చెక్ కొట్టే విధానం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా డి యల్ పి ఓ వేదవతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ పైసా ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలన్నారు. జీపీడీపీ ప్రణాళికల రూపకల్పనలో, నిధుల వినియోగంలో ఎలాంటి అజాగ్రత్త వహించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా టీమ్ సహాయం తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ దివ్య శిక్షణ ఇచ్చారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పారదర్శకంగా ప్రణాళికలు ఎలా రూపొందించాలో వివరించారు.గుర్తించిన పనులను, వాటి అంచనా వ్యయాలను ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో జీపీడీపీ ప్లాన్ కింద నిర్ణీత గడువులోగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.టైడ్,అన్‌టైడ్ నిధుల నిబంధనలకు లోబడి మాత్రమే పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.15వ ఆర్థిక సంఘం నిధులను ఆన్‌లైన్ ద్వార ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ ను సురక్షితంగా ఎలా చెల్లించాలో ప్రాక్టికల్‌గా వివరించారు.ముందుగా ఆమోదించబడిన జీపీడీపీ ప్లాన్ ప్రకారం పనికి సంబంధించిన

వర్క్ ఐడీ క్రియేషన్ చేసుకొని వివరాలను పోర్టల్‌లో ఎంటర్ చేసి వోచర్ క్రియేట్ చేసి సర్పంచ్, ఉప సర్పంచ్ కు అందించిన డిజిటల్ టోకెన్ తో బిల్లులను వెండర్ అకౌంట్ కు నేరుగా జమ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఒకరు అరెస్ట్, సొమ్ము స్వాధీనం

*అశ్వాపురం,ప్రభాతవార్త, మే 23:*

అశ్వాపురం యస్ సి కాలనీకి చెందిన నల్లగట్ల ప్రశాంత్ తమ బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో మే 10 వ తేదీన అతని ఇంట్లో చోరీ జరిగిందని బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు ఇట్టి సంఘటన పై సిఐ జి అశోక్ రెడ్డి వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసులో ఒకరిని అరెస్టు చేసి,దొంగిలించిన సొమ్ము ను స్వాధీనపరచుకున్నారు. సి ఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం యస్ సి కాలనీకి చెందిన రాగం అశోక్,ఇసంపల్లి జంపయ్య ఈ చోరీకి పాల్పడ్డారని,శనివారం నిందితుడు రాగం అశోక్ ను అరెస్ట్ చేసి,అతని వద్ద నుండి 35 గ్రాముల బంగారు వస్తువులు,206 గ్రాముల వెండి వస్తువులుస్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కేసులో మరో నిందితుడు ఇసంపల్లి జంపయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఊరికి వెళ్లే ముందు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, అదేవిధంగా ఇళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## వైద్య పరీక్షలకు వెళ్తూ విషాదం..

### ఆటో ప్రమాదంలో ఒకే కుటుంబానికి తీవ్ర గాయాలు

### కొడుకు పరిస్థితి విషమం.. కుటుంబాన్ని కలచివేసిన ఘటన

*బూర్గంపహాడ్, ప్రభాత వార్త:*

ఆరోగ్య సమస్యతో ఆస్పత్రికి వెళ్తున్న ఓ కుటుంబాన్ని విధి మరోసారి దారుణంగా పరీక్షించింది. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు బయలుదేరిన తండ్రి, తల్లి, కుమారుడు ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడిన విషాద ఘటన శనివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని కోయగూడెం సమీపంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. కరకగూడెంకు చెందిన ఆడెపు సతీష్ గతంలో తలకు శస్త్రచికిత్స చేయించుకుని చిప్ప అమర్చించుకున్నాడు. ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకునేందుకు భార్య స్వప్న, కుమారుడు మనోహర్తో కలిసి భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రికి ఆటోలో బయలుదేరాడు.కోయగూడెం సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయిన డ్రైవర్ ఆటోపై నియంత్రణ కోల్పోయి రహదారి పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు.సతీష్, స్వప్నలకు భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుండగా, కుమారుడు మనోహర్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సతీష్ మరోసారి ప్రమాదానికి గురికావడం, అదే సమయంలో భార్య, కుమారుడు కూడా గాయపడటం కుటుంబ సభ్యులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. "ఆస్పత్రికి ఆరోగ్యం కోసం వెళ్తే ప్రమాదం ఎదురైంది" అంటూ గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు.




## 108 లో ప్రసవించిన యువతి

*నెల్లికుదురు మే 23 ప్రభాతవార్త :*

ప్రసవ వేదనతో 108 వాహనంలోనే యువతి ప్రసవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది నరసింహుల పేట ఈఎంటి నవీన్ పైలెట్ రవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామ శివారు లైన్ తండా కు చెందిన బాదావత్ రాధిక నెలలు నిండడంతో పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు సమాచారం తెలుసుకున్న 108 నరసింహుల పేట సిబ్బంది గ్రామానికి చేరుకొని గర్భవతిని డెలివరీ కోసం వాహనం లో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో గ్రామ శివారు లోనే సాధారణ ప్రసవం జరిగి మగ బిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు కాగా సకాలంలో స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాధారణ ప్రసవం చేసిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



## ఉద్యోగుల ఆరోగ్య భద్రత పై స్పష్టత ఇవ్వాలి

*నెల్లికుదురు మే 23 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నూతన హెల్త్ స్కీమ్ లో సిపిఎస్ ఉద్యోగుల ఆరోగ్య భద్రత పై స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పి. తిరుమలేష్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు జూన్ రెండవ తేదీ లోపు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులు ఇస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తూనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ఉద్యోగ ఉపాధ్యాయులకు సమానంగా హెల్త్ స్కీము ప్రయోజనకరంగా ఉండేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారురాష్ట్రంలో మొత్తం 2.6 లక్షల సిబిఎస్ ఉద్యోగులు ఉండగా అందులో ఇప్పటికే 3000 మంది పదవి విరమణ పొందారని,ఇతర ఉద్యోగుల మాదిరిగానే సిపిఎస్ ఉద్యోగులు కూడా తమ వాట బేసిక్ పేలో 1.5!! చందా చెల్లిస్తున్నప్పుడు సిపిఎస్ ఉద్యోగికి కూడా ఇతర ఉద్యోగుల మాదిరిగానే ప్రయోజనం ఉండేలా హెల్త్ కార్డుల విధి విధానాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని అన్నారు ఓ పి ఎస్ ఉద్యోగుల మాదిరిగానే సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సిపిఎస్ ఉద్యోగులకు సైతం హెల్త్ కార్డులు ప్రవీణకరంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా కౌన్సిలర్ పి యాదగిరి, మండల అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సభ్యులు రామస్వామి రమేష్ లోకేందర్ తదితరులు ఉన్నారు



## చింతకానిలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ..

**ఎండల తీవ్రత దృష్ట్యా సర్పంచ్ రేవల్లి పద్మ చొరవ..**

**కూలీల ఆరోగ్యమే మా ప్రాధాన్యత..**

**సకాలంలో డబ్బులు అందుతున్నాయా అని ఆరా తీసిన సర్పంచ్**

*కాటారం, మే 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు చేసుకుంటున్న కూలీలకు శనివారం ఉపశమనం లభించింది. గ్రామంలో



పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, సర్పంచ్ రేవల్లి పద్మ సమ్మయ్య ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు చల్లటి మజ్జిగ, తాగునీటిని పంపిణీ చేశారు. కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా, అలసట చెందకుండా ఉండేందుకు పనులు జరిగే ప్రదేశంలో ప్రత్యేకంగా టెంట్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవల్లి పద్మ మాట్లాడుతూ.. భానుడి భగభగలకు కూలీలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ మజ్జిగ, చల్లటి నీటి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. మజ్జిగ పంపిణీ అనంతరం సర్పంచ్ కూలీలతో కాసేపు ముచ్చటించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన డబ్బులు వారం వారం వారి బ్యాంకు ఖాతాల్లో సకాలంలో జమ అవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. గ్రామస్తులు, కూలీల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటారపు రాకేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొసరి భాస్కర్, వార్డు సభ్యులు దీకొండ అనూష, వేల్పుల శ్రీవాణి, ముక్కెర కవిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిడిగొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి

**ఎండల తీవ్రత దృష్ట్యా మజ్జిగ పంపిణీ...**

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన...**

*కాటారం, మే 23, ప్రభాతవార్త*

వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతాలపల్లి ఆవాస గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల దాహార్తిని తీర్చడానికి సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయాన్నే సరైన సమయానికి పనులకు రావాలని కోరారు. ఎండ తీవ్రత పెరగకముందే పనులు ముగించుకుని వడదెబ్బ బారిన పడకుండా రక్షి ంచుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, నిర్దేశిత కొలతల ప్రకారం పనిచేసి పనికి తగ్గ పూర్తి వేతనాన్ని పొందాలని ఆయన కూలీలకు తెలియజేశారు. కూలీల సంక్షేమమే ధ్యేయంగా గ్రామపంచాయతీ తరపున అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ చేసిన ఈ మంచి పనిపై కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఏపీఓ నేరడ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ బందెల స్వామి, వార్డు సభ్యులు బౌతు ప్రభాకర్, నగరపు రజినీకాంత్, బౌత్ అరుణా మధుకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## నిజం కోసం నిర్భయ కలం..

**గట్ల శ్రీనివాస్ జన్మదినానికి శుభాకాంక్షల జల్లు"**

**ప్రజల గొంతుకగా నిలిచిన జర్నలిస్టుకు అన్ని వర్గాల జన్మదిన అభినందనలు.**

*గీసుగొండ మే 23 ప్రభాతవార్త.*

ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ.. అక్షరాలను ప్రజా ఆయుధంగా మలిచిన పత్రికా విలేకరి, జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా రాజకీయ,



సామాజిక, జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులు, మిత్రులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సేవాభావం, నిజాయితీ, ప్రజలతో మమేకమయ్యే స్వభావాన్ని పలువురు కొనియాడారు. అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి యువసైన్యం తరపున గట్ల శ్రీనివాస్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. సమాజంపై ఆయనకున్న సేవాభావం, అందరితో కలిసిపోయే మంచి మనసు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షి ంచారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలడుగుల నాగరాజు సహా సభ్యులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో గట్ల శ్రీనివాస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్ మాట్లాడుతూ.. "ప్రజల గొంతుకగా నిలుస్తూ నిర్భయ జర్నలిజానికి ప్రతీకగా గట్ల శ్రీనివాస్ నిలిచారు. ఆయన కలం ఎప్పుడూ సామాన్యుల పక్షాన మాట్లాడుతుంది" అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమేట్ మాట్లాడుతూ.. "అణగారిన వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంలో గట్ల శ్రీనివాస్ పాత్ర అభినందనీయం. ఆయనలాంటి జర్నలిస్టులు సమాజానికి అవసరం" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు ఆకుల రుద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. "పత్రికా రిపోర్టర్‌గా ప్రజలకు దగ్గరై అందరి అభిమానాన్ని పొందిన మంచి మనసున్న వ్యక్తి గట్ల శ్రీనివాస్. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆయన మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్నస్వామి నమిండ్ల మాట్లాడుతూ.. "సహృదయంతో అందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం గట్ల శ్రీనివాస్‌ది. ఆయనకు దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిని ప్రభాకర్ మాట్లాడుతూ.. "ప్రజా సమస్యలపై రాజీ పడని కలం గట్ల శ్రీనివాస్‌ది. సమాజ హితం కోసం ఆయన చేస్తున్న జర్నలిజం యువతకు ఆదర్శం" అని కొనియాడారు. కర్నకంటి రామ్మూర్తి మాట్లాడుతూ.. "ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్న మంచి మనసున్న వ్యక్తి గట్ల శ్రీనివాస్. ఆయన సేవా దృక్పథం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. గజ్జి రవి మాట్లాడుతూ.. "ప్రియ మిత్రుడు గట్ల శ్రీనివాస్ జీవితం ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండిపోవాలి. ఆయన ప్రతి అడుగు విజయానికి దారితీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన నిలిచే ధైర్యవంతమైన జర్నలిజం, సామాజిక స్పృహ, సేవా భావంతో ముందుకు సాగుతున్న గట్ల శ్రీనివాస్‌కు ఈ జన్మదినం ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

## ఎసఐ రాజేష్‌ని సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

*దమ్మపేట, మే 23, ప్రభాతవార్త:*

దమ్మపేట నూతన ఎసఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్‌ని శనివారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మాని ంచి, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎసఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట ఎసఐ గా చేసినప్పుడు దమ్మపేట మండలం నాకు సుపరిచితం అన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గంతో సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ వలన జరుగుతున్న ప్రమాదాలు, మితిమీరిన వేగంతో బైకు నడుపుతున్న యువతను అరికట్టే చర్యలు, ప్రమాదాలు జరిగే స్థలాలు, టర్నింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసే వాటి గురించి ఎస్సై చర్చించారు. ఎసఐని కలిసిన వారిలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీనివాసరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ఉన్నారు.




## ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ చెల్లించాలి

*కేసముద్రం, మే 23, ప్రభాతవార్త*

ఉపాధి హామీ పనులు చేస్తూ మృతి చెందిన కూలీల కుటుంబాలకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేసముద్రం ఎంపీడీవో



కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శంకర్ లాల్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మండలంలోని అర్పణపల్లి గ్రామంలో ఈనెల 19న ఉపాధి హామీ పనిచేస్తున్న నేరెళ్ల సోమయ్య పని ప్రదేశంలో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ గురికాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, ప్రభుత్వం స్పందించి సోమయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇచ్చి ఆదుకోవాలని, ఉపాధి పనులు జరిగే చోట టెంటు సౌకర్యం మజ్జిగ ప్యాకెట్లు చల్లని నీళ్లు అందించాలని వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు నేరెళ్ల మురళి మంజుల ముఖేష్ పాల్గొన్నారు.

## విజేత టీముకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

*కారేపల్లి మే 23 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేయడంతో పాటు రైతు బీమా రైతు భరోసా రుణమాఫీ అమలు చేసిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారుసింగరేణిమండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో గుడిపూడి తిరుమల రావు తల్లి గుడిపూడి వెంకట్ రావమ్మ జ్ఞాపకార్థం 1000 మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు ట్రోఫీ మహిళలకు చీరలు శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. ఫోటో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించే క్రమంలో ప్రభుత్వం ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్న రైతుల ప్రయోజనమే ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మొదటిసారిగా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నెలకొల్పడం అందరూ హర్షించదగ్గ విషయమన్నారు. రైతులు పండించిన పంటకు సరైన ధరలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలుకు మద్దతు ధర రూ.2,400 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. క్వింటాకు 1000 రూపాయలు అదనంగా ప్రభుత్వం జమ చేసి కొనుగోలు చేస్తుందన్నారు మండలంలో 45 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సన్న బియ్యం రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు..ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో తాసీల్దార్ గుడిపూడి తిరుమలరావు సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ్డగోడు ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మంజుల, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నరసింగు శ్రీనివాసరావు పెదబోయిన ఉమా శంకర్ గ్రామ సర్పంచి ఎల్లయ్య ఆంగోతు మత్రు నాయక్ హనుమంతరావు భూక్యా చిట్టి బాబు వల్లభనేని చంద్రశేఖర్ దుగ్గినేని సత్యనారాయణకంటగాని కమలాకర్కంటగాని కిషోర్భూక్యా విజయ్ లాయర్ నరసింహ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు అకాడమీ చైర్మన్ ను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక

**మే 23, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణను తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమలు కుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ నిర్మాత, అలుపెరుగని ఉద్యమ నాయకున్ని నూతనంగా "తెలుగు అకాడమీ చైర్మన్" గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమించడం హర్షించదగ్గ విషయమై అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి ఆధ్వర్యంలో శనివారం ఉద్యమకారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం (బోకే) అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి గారు మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుండి తెలంగాణ ఆకాంక్షల కోసం నిరంతరం శ్రమించిన వెంకట్ నారాయణ సార్ కి తెలుగు అకాడమీ చైర్మన్ పదవి దక్కడం ఉద్యమకారులందరికీ గర్వకారణమని హర్షం



వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో దౌత్యకారునిగా వ్యవహరిస్తూ, తొలి నుండి రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ముఖ్య నాయకులు కెడల ప్రసాద్, ఐతం నగేష్, రుద్రోజు నవీన్, నవరత్న ఆనంద్ గౌడ్, సయ్యద్ గౌస్, ఎండి అస్లాం, ఎండి ఆజి, అంకుష్ వాలి, రామ్ కుమార్, జి. రవీందర్, టి. మార్కండేయ, స్వర్ణలత, దేవి, పద్మ, జన్ను భాగ్య, బొల్లు లక్ష్మి, జి స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్ మండలంలో కొయ్యకాళ్ల మంటల బీభత్సం

**మామిడి తోట, తాటి వనం బుగ్గి**

కమలాపూర్: ప్రభాతవార్త



.కమలాపూర్ మండలంలో వరి కొయ్యకాళ్లను తగలబెట్టే నిర్లక్ష్యపు చర్య రైతుల పాలిట శాపంగా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లో వేసిన నిప్పు రైతుల జీవనాధారాన్ని కాల్చేస్తోంది. మర్రిపల్లిగూడెం గ్రామ శివారులో ఓ రైతు పొలంలోని కొయ్యకాళ్లకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న గూడూరు గ్రామవాసి అయిన చేన్నబోయిన మూర్తి కి చెందిన 5 ఎకరాల మామిడి తోటకు మంటలు అంటుకున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలతో నిండిన తోట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కళ్లముందే తోట కాలి బూడిదవ్వడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరయ్యాడు. దాదాపు రూ.3 లక్షల విలువైన పంట నష్టం వాటిల్లిందని, ఏళ్ల తరబడి పెంచిన తోట ఒక్కసారిగా కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా కమలాపూర్ పట్టణ కేంద్రంలో ఎల్లమ్మ ఆలయం నుంచి కన్నూరు రహదారి మార్గంలో దుబ్బల ప్రాంతంలో ఉన్న భారీ తాటి వనం కూడా కొయ్యకాళ్ల మంటలకు బలైంది. ఈ ప్రమాదంలో 1000 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. అందులో కల్లు గీసుకుంటున్న 100కి పైగా తాటి చెట్లు సైతం దగ్ధమయ్యాయి. తాటి చెట్లనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న గీత కార్మికులకు ఇది తీరని దెబ్బ. రోజువారీ ఉపాధి ఒక్కసారిగా కోల్పోయి గౌడన్నలు రోడ్డున పడ్డారు. రైతుల ఆవేదన: పంట కోతలు పూర్తయిన తర్వాత కొయ్యకాళ్లను తగలబెట్టడం ఆనవాయితీగా మారిందని, అయితే ఒక్క నిప్పు రవ్వ పక్క పొలాల్లోని తోటలను, చెట్లను బూడిద చేస్తోందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు కొయ్యకాళ్లు తగలబెట్టకుండా రైతుల్లో అవగాహన కల్పించాలని, నష్టపోయిన రైతులను, గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# సెలవులు అన్నమాటే గాని సర్వం పనులు

**వేసవి ఎండల్లోను తప్పని ఉపాధ్యాయుల జాతీయ డ్యూటీలు**

**ఆత్మకూర్ ప్రభాతవార్త మే 23**

బడి పిల్లలకు సెలవులు వచ్చినా, ఉపాధ్యాయులకు మాత్రం సెలవులు అన్న మాటే లేకుండా పోయింది. ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు జాతీయ బాధ్యతల పేరిట జన గణన (సెన్సస్) విధులు ఉపాధ్యాయులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేసవి సెలవుల్లో విశ్రాంతికి దూరమై ఇళ్ల చుట్టూ తిరుగుతూ సర్వే పనుల్లో నిమగ్నం అయ్యారు. ఒక వైపు గృహ గణన మరో వైపు బడి బాటకు హాజరు కావాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం ఉపాధ్యాయులు అనేక అవస్థలు పడుతున్నారు. పలువురు ఎండలకు తట్టు కో లేక ఆస్పత్రి పాలవుతున్నారు. బడిబాట, పేరెంట్ మీటింగ్ అంటూ ఉత్తర్వులు ఇవ్వడం ఉపాధ్యాయుల్లో నైరాశ్యం నెలకొన్నది. మరో వైపు ఎండల తో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. అధికారుల పొంతన లేని ఆదేశాల వల్ల టీచర్లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని పలువురు ఉపాధ్యాయులు వాపోయారు. అధికారులు టీచర్లకు టార్గెట్ ఇవ్వడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఎండల్లోనూ ఆగని సర్వేల రథం ..ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లుగా , సూపర్వైజర్లుగా నియమించడంతో వారంతా ఉదయం నుంచే క్షేత్రస్థాయిలోకి వెళ్తున్నారు. గతంలో ఎన్నికల విధులు, బి ఎల్ వో బాధితులతో అలసిపోయిన ఉపాధ్యాయులకు, ఇప్పుడు వేసవిలో జన గణన డ్యూటీలు అదనపు భారంగా మారాయి. ఈసారి సర్వే ప్రక్రియ అంతా మొబైల్ యాప్ ల ద్వారా డిజిటల్ రూపంలో చేస్తుండడంతో, సాంకేతిక



సమస్యల నడుమ డాటా ఎంట్రీ చేయడం వారికి కత్తి మీద సాము లాగా మారింది గ్రామాల్లోని ప్రజల సఫర్యలు పదింతలు ఉత్సాహం ఇస్తున్నాయి ఈ కష్టాల నడుమ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు లభిస్తున్న ఏకైక ఊరట సమాజం ఇచ్చే గౌరవమే. గ్రామాల్లోని ప్రజలు ఉపాధ్యాయులు తమ ఇంటికి వివరాల కోసం వచ్చిన ఉపాధ్యాయులను "సార్"..."మేడం"రండి కూర్చోండి మంచినీళ్లు తాగండి అంటూ ఎంతో సాధారంగా ఆహ్వానిస్తున్న తీరు, బాగా ఎండగా ఉంది కాసేపు కాసేపు కూర్చోండి అంటూ గ్రామాల్లో ప్రజలు చూపిస్తున్న ఆధార అభిమానాలు ఉపాధ్యాయులకు పదింతల ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. ఈ గౌరవమే తమ అలసటను మరిపిస్తుందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు

## ధర్మాపురంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ధర్మసాగర్, మే 23 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట దిగుబడులు పెంచేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించి పచ్చిరొట్ట ఎరువులను ఉపయోగించాలని సూచించారు. అలాగే వరి సాగులో కొత్త రకాల వినియోగం, వాటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.నల్ల చౌడు భూముల్లో జీలుగా వినియోగం, సాగులో తీసుకోవాల్సిన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ ఎన్. రమ్యశ్రీ సమగ్ర సస్యరక్షణ, పురుగుమందుల వినియోగంలో రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, సురక్షిత పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమాదేవి, రగోతం రెడ్డి, ఉప సర్పంచ్ రవి వర్మ, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.రైతులు పెద్ద సంఖ్యలో హాజరై వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తెలుసుకున్నారు.

## కమలాపూర్‌లో బడిబాట పై సమీక్ష.

**కమలాపూర్; ప్రభాత వార్త.**

కమలాపూర్: 202627 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే లక్ష్యంతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఖిబడిబాటఖి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్థాయిలో ఉపాధ్యాయులు అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోవు. అన్ని వసతులతో నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నాం. ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌తో పాటు కాస్మోటిక్ ఛార్జీలు కూడా ఇస్తున్న విషయాన్ని ప్రతి తల్లిదండ్రులకు తెలియజేయాలి" అని సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ, "మన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ఫలితాల్లో రాష్ట్రంలోనే ముందున్నాయి. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో కమలాపూర్ మండలం జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించింది. పలువురు విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో టాప్ మార్కులు సాధించారు. ఈ విజయాలను తల్లిదండ్రులకు వివరించి వారిలో భరోసా కల్పించాలి. డిజిటల్ తరగతులు, లైబ్రరీ, ఆటస్థలం వంటి అన్ని సౌకర్యాలు మన బడుల్లో ఉన్నాయని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలి" అని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామస్థాయిలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని అధికారులు ఆదేశించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ శ్రీను, జి సి డి ఓ, సునీత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వడ దెబ్బతో వృద్ధురాలు మృతి

**కాజీపేట్ మండల్ మే23(ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మాతంగి.కమలమ్మ భర్త ఆనందం(75)వడదెబ్బతో శుక్రవారం మరణించారు.గత నాలుగు రోజులుగా ఎండ తీవ్రతతో అవస్థలు పడిన మాతంగి.కమలమ్మ. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోనే తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. మాతంగి.కమలమ్మ మృతి వార్త తెలిసి గ్రామస్తులు కుటుంబ సభ్యులు, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## మాజీ మావోయిస్టు నేత కందగట్ల యాదగిరి తల్లి మృతి

**కాజీపేట్ మండల్ మే23(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం 44వ డివిజన్ నగరం బట్టుపల్లిలో మాజీ మావోయిస్టు నేత కందగట్ల యాదగిరి మాతృమూర్తి కందగట్ల బుచ్చి మల్లమ్మ అనారోగ్యంతో మరణించినారు వారి భౌతిక దేహానికి పూలమాల చేసి నివాళులర్పించిన 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్,రాజారపు.స్వామి వారితో పాటు మాజీ నగర కార్యదర్శి,పోలేపాక.ఎ ెంకటస్వామి,బట్టుపల్లి, గ్రా మఅధ్యక్షులు,జక్కుల. సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాయిత. శ్రీనివాస్,ఇందిరమ్మ కాలనీ,అధ్యక్షు లు,సిల ంవేరు. కరుణాకర్,పడాల.మొగిలి,జక్కుల.నవీన్, యాదవ్,నాగపురి,యాదగిరి, వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

